# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 06 ఫిబ్రవరి 2023


## వైభవంగా శ్రీసీతారామాలయ ప్రథమ వార్షికోత్సవం

**కమలాపురం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని చదిపిరాళ్ల ఎస్సీ కాలనీలో ప్రతిష్టించిన శ్రీ సీతారాముల ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ పదో వార్షికోత్సవం పురస్కరించుకొని ఆలయ పూజారులు ఉదయాన్నే అభిషేకాలు కలశ స్థాపన హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా చదిపిరాళ్ల గ్రామానికి చెందిన చల్ల సుధాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఆదివారం మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. రాత్రికి దుగ్గాయపల్లె భజన భక్త బృందం చదిపిరాళ్ల భజన బృందం ఆలయంలో భజన కార్యక్రమం నిర్వహించారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం

**ఒంటిమిట్ట పిబ్రవరి5 ప్రబాతవార్త:**

స్దానిక కోదండరామాలయంలో ఆదివారం పౌర్ణమి కల్యాణం ఆత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి నెల పౌర్ణమి రోజున ఆలయంలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తారు. ఆందులో బాగంగా ఆదివారం ఆలయంలో కల్యాణంను నిర్వహించారు. ఆదివారం వేకువజామునే ఆర్చకులు శ్రావన్‌కుమార్, పవన్‌కుమార్‌లు మూ లవిరాట్‌లకు ఆభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం ఉత్సవ మూర్తులను ఆలయఆర్చకులు వీణరాఘవాచార్యులు, మనోజ్‌కుమార్‌లు ఆలకంరించి కల్యాణ వేదిక పైఆశీనులను చేశారు. వేద మంత్రోచ్చారణలమద్య కల్యాణ తంతును ప్రారంభించారు. సరిగ్గా 10.10 నిమిషాలకు ఉత్సవమూర్తులపై జిలకరా బెల్లం ఆమర్చారు. ఆనంతరం మాంగల్యదారణ గావించారు. వివిద ప్రాంతలనుంచి భక్తులు విచ్చేసి కల్యాణాన్ని వీక్షించారు. కార్య క్రమంలో ఆలయ ఆదికారులు, భక్తులుపాల్గోన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

**–జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్**





**రాయచోటి.ఫిబ్రవరి05 ప్రభాతవార్త**

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ పేర్కొన్నారు. ఆదివారం కడప వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియం నందు అన్నమయ్య జిల్లా, కలెక్టర్ వర్సెస్ ఎస్పీ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ నిర్వహిడచం జరగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొని ఆరోగ్యంగా జీవించాలన్నారు. ఈ క్రికెట్ పోటీలలో ఓడినవారు నిరుత్సాహం చెందకుండా నెక్ట్స్ మ్యాచ్‌లో గెలవాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లాలన్నారు. వైఎస్సార్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భరత్‌రెడ్డి కడప మాస్టర్స్ క్రికెట్ క్లబ్ తరపున క్లబ్ తరపున క్రికెట్ కిట్, 50 మందికి క్రికెట్ యూనిఫాం అందజేయడం ఎంతో శుభపరిణామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరు క్రికెట్ బాగా ఆడి గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్దన్‌రాజు మాట్లాడుతూ కలెక్టరేట్ సిబ్బంది ఎస్పీ కార్యాలయ సిబ్బంది మంచి స్పోర్టివ్‌గా క్రికెట్ మ్యాచ్ ఆడడం జరిగిందన్నారు. మనం విధి నిర్వహణలో ఉన్నప్పటికి క్రికెట్ మ్యాచ్ ఇంతటితో ఆపకుండా క్రమం తప్పకుండా ప్రాక్టిస్ చేస్తూ క్రికెట్ ఆడుతూ ఉండాలన్నారు. దీంతో శరీర దృఢత్వంతో పాటు ఆరోగ్యంగా ఉంటామన్నారు. కార్యక్రమానికి ముందు ఎస్పీ టీం టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నారు. ఇందులో కలెక్టర్ టీంకు కలెక్టర్ కెప్టెన్‌గా ఎస్పీ కెప్టెన్‌గా వ్యవహరించారు. ఈ క్రికెట్ మ్యాచ్ రెండు జట్ల మధ్య హోరా హోరీగా కొనసాగింది. మొదటగా ఎస్పీ టీం బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 176 రన్‌లును సాధించింది. 177 పరుగులు లక్ష్యంతో బరిలోకి దిగిన కలెక్టర్ టీం 151 పరుగులు చేసి 19.5 ఓవర్లలో ఆలౌట్ కావడం జరిగింది. జిల్లా కలెక్టర్ 3 రన్స్ ఎస్పీ 5 రన్స్ చేసి క్రీడాకారులను చూపరులను ఆకట్టుకున్నారు. ఈ మ్యాచ్‌లో ఇన్‌స్పైరింగ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, బెస్ట్ కెప్టెన్ ఆఫ్‌ది టోర్నమెంట్ ఎస్పీ హర్షవర్దన్‌రాజు, నిలిచారు. విన్నర్స్ ఎస్పీ టీం, రన్నర్స్ కలెక్టర్ టీంగా గెలిచారు. కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భరత్‌రెడ్డి, కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## రూ. 10కోట్లు విలువ చేసే చెరువు స్థలంపై కబ్జాదారుల కన్ను



- రెవిన్యూ, ఇరిగేషన్ అధికారుల సమన్వయ లోపం!
- మామూళ్ళతో సరిపెట్టుకుంటున్న అధికారులు
- ప్రధాన రహదారి ఆనుకొని చెరువు స్థలం

**బద్వేలు, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త :**

పట్టణంలోని పోరుమామిళ్ళ బైపాస్ రోడ్‌లో గల నాగుల చెరువుకు సంబంధించిన 70 సెంట్లు చెరువు స్థలం కబ్జాకు గురవుతున్నా పట్టించుకునే నాధుడే లేరు. సర్వే నెంబర్ 1156 లో ఉన్న ఈ చెరువు స్థలం రిజిస్ట్రేషన్ భూములకు ఆనుకొని ఉండడం వలన దీనిపై కన్నేశారు. చెరువు స్థలం పరిరక్షించాలని ఈ విషయంపై నీటి సంఘం అధ్యక్షులు సింగసాని శివయ్య ఎన్నో మార్లు అధికారులకు విన్నవించడమేగాక హై కోర్టుకు కూడా వెళ్ళిన సంఘటనలు ఉన్నాయి. కానీ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనపడుతుంది. ఒక పక్క రెవిన్యూ అధికారులు ఈ స్థలంపై ప్రత్యేక దృష్టి పెట్టి గతంలో హెచ్చరిక బోర్డులు వేసినా తరువాత వాటిని కబ్జాదారులు తొలగించిన సంఘటనలున్నాయి. ముఖ్యంగా ఇరిగేషన్ శాఖ అధికారుల పర్యవేక్షణలో చెరువు స్థలాలు, కుంట స్థలాలు కబ్జాకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత ఉన్నా వారు మామూళ్ళు తీసుకొని కబ్జాదారులనే ప్రోత్సహించి నట్లుగా వదిలేయడం జరుగుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉంటే రెవిన్యూ శాఖ, ఇరిగేషన్ శాఖ అధికారుల సమన్వయ లోపం కారణానే చెరువు స్థలం కబ్జాకు గురవుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. పోరుమామిళ్ళ బైపాస్ రోడ్‌లో లక్షల రూపాయలు విలువైన చెరువు స్థలాన్ని ఒకసారి పరిశీలిస్తే ఇది చెరువుకు సంబంధించిన స్థలం కాదన్నట్లుగా కనపడుతుంది. ముందు భాగంలో 70 సెంట్ల చెరువు స్థలం, వెనుక భాగంలో రిజిష్టర్ భూము లను ప్లాట్లుగా మార్చుకొని లక్షల రూపాయలు విక్రయాలు జరుపుతూ వాటికి రహదారి ఈ చెరువు స్థలం గుండానే వెళ్ళవలసి వస్తుంది కాబట్టి దీనిపైన కన్నేసినట్లు తెలుస్తుంది. సెంటు స్థలం విలువ 20 లక్షల రూపాయలు పలుకుతుండడంతో 70 సెంట్ల విలువ సుమారు 14 కోట్ల రూపాయలు ఉంటుందని అనధికారికంగా పలువురు చెబుతున్నారు. ఇంత విలువైన చెరువు స్థలం కబ్జాకు గురవుతున్నట్లు కనపడుతున్నా ఎందుకు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. వాటికి సంబంధించిన ఆనవాళ్ళు కూడా లేకుండా చేయాలనే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. గతంలోనే దీనిపైన కన్నేసినా 'వార్త' దినపత్రికలో వచ్చిన కథనంపై అధికారులు స్పందించి హెచ్చరిక బోర్డులు వేసినప్పటికీ నేడు వాటిని తొలగించి మళ్ళీ కబ్జా ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. కోట్ల రూపాయలు విలువైన రిజిష్టర్ భూములకు ప్రధాన రహదారి ఈ చెరువు స్థలమే కావడం విశేషం. దీనిపైన అధికారులు స్పందించక పోవడానికి అనేక కారణాలున్నాయని పలువురు చెబుతున్నారు. రెవిన్యూ, ఇరిగేషన్ సంబంధించిన క్రింది స్థాయి సిబ్బంది నుండి అధికారుల వరకు ప్రతి ఒక్కరికీ మామూళ్ళు ఇచ్చి కబ్జాకు యత్నిస్తున్నట్లు సమాచారం. ఇంత విలువైన స్థలాన్ని గాలికి వదిలేసి ఎలాంటి ఆనవాళ్ళు లేకుండా చేస్తున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అధికారులు చెప్పాలి. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురై ప్రజా అవసరాలకు ఒక్క సెంటు స్థలం లేదని నిత్యం అధికారులు, ప్రజా ప్రతినిధులు లబోదిబోమంటున్నారు కానీ, నేడు పట్టణ నడిబొడ్డున 70 సెంట్ల చెరువు స్థలం ఉన్నా వాటిని ఏ విధంగానైనా ఉపయోగించుకునే అవకాశం ఉన్నా ఫలితం లేకుండా పోతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువు స్థలాన్ని కబ్జాకు గురి కాకుండా కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## సంక్షేమ ఫలాలతో ప్రజల్లో పండుగ వాతావరణం

### ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా



స్థానిక 42/3 వ డివిజన్ నబీకోటలోని పలు వీధులు, బి ప్రభుత్వం" కార్యక్రమాన్ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖామంత్రి అంజాద్ బాషా నిర్వహించి, నబీకోట కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ నుండి ప్రారంభించారు. లి90 వ రోజైన గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా ఉప ముఖ్యమంత్రి కి అభిమానులు,నగర ప్రజానీకం, మహిళలు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి... రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. లిలిరాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డు లోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ది సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు కార్పొరేటర్ చల్లా స్వప్న, ఇంచార్జి చల్లా రాజశేఖర్, తహసీల్దార్ శివ రామి రెడ్డి, మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ బంగారు నాగయ్య, కార్పొరేటర్లు షేక్ మహమ్మద్ షఫీ, బండి ప్రసాద్, నాగేంద్ర, రెడ్డి ప్రసాద్, వైకాపా నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, ఎన్ఆర్ఐ తోట కృష్ణతుమ్మలకుంట శివ శంకర్, షఫీఉల్లాహ్, అహమ్మద్, నాయకురాళ్లు టి.వి. సుబ్బమ్మ, మరియలు, నారాయణమ్మ, ఛైర్మన్ లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పక్కాగా ఉచిత బియ్యం

### జనవరి నుంచి ఏడాది పాటు ఉచితంగా పంపిణీ



**రాయచోటి.జనవరి31 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బియ్యం పంపిణీని పక్కాగా లబ్దిదారులకు అందిస్తున్నారు. రేషన్ వాహనాల ద్వారా ఇంటి ముంగిటకు వెళ్లి బియ్యాన్ని అందజేస్తున్నారు. ప్రతి నెలా జిల్లాలో 85 నుంచి 90 శాతం పంపిణీ చేస్తున్నారు. ఇప్పటి వరకు కిలో బియ్యాన్ని రూ.1కి అందజేస్తున్నారు. ఇక నుంచి కార్డుదారులకు ఉచితంగా ఇవ్వనున్నారు. ప్రతి నెలా జిల్లాలో 7472.525 టను ్నలు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు రేషన్ బియ్యాన్ని ఇక నుంచి పూర్తి ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. ఆ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసి జనవరి నుంచి ఉచితంగా పంపిణీ ప్రారంభించింది. రేషన్ కార్డుదారులకు కార్డులోని ఒక్కొక్కరికి 5 కేజిల చొప్పున రేషన్ బియ్యాన్ని ఒక్క రూపాయికే అందిస్తున్న ప్రభుత్వం నూతన సంవత్సరంలో ఏడాది పాటు పూర్తి ఉచితంగా బియ్యం పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంది. రేషన్ వాహనాల ద్వారా అందించే పంచదార, కందిపప్పునకు మాత్రమే డబ్బులు తీసుకుంటారు. కేజి కందిపప్పు రూ.67, అరకిలో పంచదార రూ.17 తీసుకుని బియ్యం మాత్రమే ఉచితంగా అందిస్తారు. అన్నమయ్య జిల్లాలో 4,95,780 మంది కార్డుదారుల కుటుంబాలకు 7472.525 టన్నుల బియ్యం సరఫరా అవుతోంది. కార్డులో ఉండే ప్రతి ఒక్కరికి ఐదు కేజీల చొప్పున ప్రతి నెలా బియ్యం పంపిణీ చేస్తారు. జిల్లాలో ఉన్న 1123 రేషన్ దుకాణాల ద్వారా 310 రేషన్ పంపిణీ వాహనాల ద్వారా కార్డుదారులు ఇంటి వద్దకే బియ్యాన్ని అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల పేద ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.



**జనవరిలో ఉచిత బియ్యం ఇచ్చారు:**

గత కోవిడ్ సమయంలో ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ చేశారు. మళ్లీ కొత్త సంవత్సరం జనవరిలో ఉచిత బియ్యం ఇచ్చారు. ముఖ్యమంత్రి ఉచితంగా బియ్యంను పంపిణీ చేయడం సంతోషంగా ఉంది.

**(బుక్కె.వెంకటరమణ, కుప్పగుట్టపల్లి, టి.సుండుపల్లి, అన్నమయ్యజిల్లా)**

## విశ్వసాయి ర్యాంకర్లకు ప్రతిభా పురస్కారాలు






## సామాన్యునిపై...బోం'డాం'

**పీలేరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**



వేసవి తాపం తీర్చుకునేందుకు ప్రజలు ఎక్కువగా కొబ్బరి బోండాం తాగేందుకు ఇష్టపడుతుంటారు. ఇదే అదనుగా వ్యాపారులు వీటిని ఎక్కువ ధరకు అమ్ముతుండడంతో ప్రజలు పెదవి విరుస్తున్నారు. వీటి అమ్మకాలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరలను ఇష్టం వచ్చి నట్లు పెంచేస్తున్నారు. కొబ్బరి చెట్టు నుండి కొబ్బరి బొండాల ఒకొక్క కాయ రేటు రూ.16లు పడుతుంది. చివరకు వ్యాపారులు కొనుగోలుదారులకు విక్రయించేది రూ.30నుంచి 40లు వరకు ఉంటుంది. కొబ్బరి బొండాలు విక్రయ కేంద్రాలు పీలేరు పట్టణంలో దాదాపు 50పైగానే ఉన్నాయి. మంచి నీరున్న బొండాంను రూ.30లు విక్రయిస్తున్నారు. అత్యవసరం అయితే ప్రభుత్వాసుపత్రి వద్ద, ఇతర ప్రైవేటు ఆసుపత్రుల వద్ద తోపుడుబండ్లపై ఉంచుకొని వ్యాపారస్తులను రాత్రి సమయాల్లో అనారోగ్యంగా ఉన్నవారికి కావాలని వెలితే రూ.50నుంచి 60లు చొప్పున బొండాలు అమ్ముతున్నారు. ఆసుపత్రి ప్రాంగణాలు నెలకొల్పిన కొబ్బరి బోండాల విక్రయాల వద్ద ఈ ధర ఉంటుం ది. పంచాయితీ అధికారులు ఇప్పటి వరకు తనిఖీలు వీరిపై చేసిన దాఖలాలు లేవు. దీనిపై ఏ నాడు ఏ అధికారి, ప్రజాప్రతినిధి చర్చించక పోవడం విడ్డూరంగా ఉంది. రోజు ఇంత పెద్ద మొత్తంలో పేదలు దోపిడికి గురవుతన్నా పట్టించుకునే అధికారులే లేరు. ఏ ఇదిమాత్రం ప్రభుత్వానికి ఆధాయం కాదా కనీసం ఇప్పటికైనా ఇలాంటి వ్యాపారులపై అధి కారులు చర్యలు తీసుకొవాలని కోరుతున్నారు.

## వివేకా హత్య కేసులో నిజాలు త్వరలో తెలుస్తాయ్

- వివేకా మాజీ కారు డ్రైవర్ దస్తగిరి
- సీబీఐ ప్రత్యేక కోర్టుకు బదిలీ కావడం శుభ పరిణామం
- సీబీఐ విచారణకు హాజరై పలు కీలక వ్యాఖ్యలు చేసిన దస్తగిరి



**కడప క్రైం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**

సంచలనం సృష్టించిన వివేకా హత్య కేసులో నిజాలేంటో ఇక ముందు తెలుస్తాయని వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉండి అప్రూవర్‌గా మారిన అతని మాజీ కారు డ్రైవర్ దస్తగిరి తెలి పారు. ఆదివారం కడప నగర శివవార్ల లోని కేంద్ర కారాగార అతిథి గృహంలో సీబీఐ విచారణకు దస్తగిరి హాజ రయ్యారు. విచారణలో పాల్గొన్న దస్తగిరి పలు కీలక వ్యాఖ్య లు చేశారు. సీబబీఐ ప్రత్యేక కోర్టుకు ఈ కేసు బదిలీ కావడం శుభపరిణామమని సీబీఐ తమ విచారణ వేగవంతం చేసిందని దస్తగిరి పేర్కొన్నారు. ఈ హత్య కేసులో కీలకంగా వ్యవహరించిన వారిని మలి దశ విచారణలో విచారిస్తోందన్నారు. సీబీఐ విచారణకు హాజరై బయటకు వచ్చిన అనంతరం దస్తగిరి మాట్లాడుతూ ఇంత కాలం దస్తగిరి చెప్పింది అపద్ధమన్నారని నిజాలేంటో ఇక ముందు తెలుస్తాయని ఆయన వెల్లడించారు. ఈనెల 10వ తేదీన హైదరాబాదులోని సీబీఐ ప్రత్యేక కోర్టులో వివేకా హత్య కేసులో ఐదుగురు నిందితులు హాజరుకానున్నారు. వారిలో గజ్జల ఉమా శంకర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, సునీల్ యాదవ్‌తో పాటు బెయిల్‌పై ఉన్న ఎర్రగంగిరెడ్డి, దస్తగిరిలు కోర్టుకు హాజరు కానున్నారు. ఈనెల 10వ తేదీ సీబబీఐ కోర్టులో హాజరు కావాలని తనకు సమన్లు అందించి నట్లు దస్తగిరి తెలిపారు. కడప కేంద్ర కారాగారం అతిథి గృహంలో సమన్లు అందుకోవడం జరిగిందని త్వరలోనే అన్ని ప్రశ్నలకు సమాధానలు లభిస్తాయన్నారు. అధికారులు అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానాలు ఇస్తానని సీబీఐ పక్కా సమాచారంతోనే పిలుస్తున్నారని అందులో భాగంగానే అవినాష్ రెడ్డిని విచారించారన్నారు. ఈ కేసులో ఎవరి పాత్ర ఏంటనేది సీబీఐ త్వరలోనే వెల్లడిస్తుందని తాను నమ్ముతున్నానని దస్తగిరి తెలిపారు. రాష్ట్రంలో జగన్ సీఎంగా ఉండడంతోనే విచారణ ఆలస్యమైందని ఇప్పుడు తెలంగాణకు బదిలీ కావడంతో కేసు దర్యాప్తు వేగవంతం అవుతోందన్నారు. జగన్ తలుచుకొని ఉంటే 10 రోజుల్లోనే హత్య కేసు ముగిసే దని ఆయన పట్టించుకోలేదన్నారు. అన్ని విషయాలు కోర్టులో తెలుపుతానని రాష్ట్రం అంతా నిజం కోసం వేచి చూస్తోం దన్నారు. ఈ కేసులో ప్రదాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వివేకా అత్యంత సన్నిహితుడు ఎర్ర గంగిరెడ్డి శనివారం కేంద్ర కారాగారం అతిథి గృహంలో ఉన్న సీబీఐ అధికారుల నుంచి సమన్లు అందుకున్నారు.

## రహదారి భద్రత పట్ల అవగాహన అవసరం

**కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**

కడప నగరం ఎర్రముక్కపల్లెలోని శివ శివాని పాఠశాలలో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు నిర్వహించిన రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో కడప ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సీతారామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితం పట్ల, జీవించడం పట్ల అవగాహన కలిగినట్లే రహదారి ప్రయాణాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత సూచనలను పాటించాలన్నారు. తల్లి దండ్రులు చిన్న పిల్లలకు వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపకూడదన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమన్నారు. కరస్పాండెంట్ రమని మాట్లాడుతూ అతి వేగం ప్రమాదకరమని రోడ్డు నియమ నిబంధనలు పాటలించాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై సుబ్రమణ్యం, సబ్ డైరెక్టర్ నాగేంద్రారెడ్డి, వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.



## డబ్బులు ఇస్తే దేనికైనా పట్టా..

- ఉన్నతాధికారుల ఉదాసీనత కారణం
- సంబంధిత అధికారులపై చర్యలేవీ

**సిద్దవటం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**



భూముల వ్యవహారంలో రెవెన్యూ అధికారుల తీరుపై ఎన్నో విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఉన్నతాధికారులు చూసీ చూడనట్లు వెళ్లడంతో భూముల విషయంలో రెవెన్యూ లీలలు కొనసాగుతూనే ఉన్నాయి. సిద్దవటం మండలం మూలపల్లి గ్రామం శివారులో ఆర్అండ్‌బీ రహదారికి పట్టా ఇచ్చిన ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చెరువు కుంటలు, కొండలు, వాగులు, వంకలు సైతం అధికారులు పట్టాలు ఇచ్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కానీ ఆర్అండ్‌బీ రోడ్డుకు సైతం పట్టాలు ఇవ్వడంపై ఎన్నో విమర్శలకు దారి తీస్తున్నాయి. రెవెన్యూ అధికారులు డబ్బులకు దాసోహమై ఎన్నో అక్రమాలకు పాల్పడడం సార్వసాధరణమై పోయింది. ఉన్నతాధికారులు ఎటువంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోక పోవడంతో నిత్యం భూ బకాసురులకు ప్రభుత్వ భూములు అప్పనంగా పట్టాలు చేసుకునే ఉదంతాలు ఎన్నో వెలుగులోకి వస్తున్నాయి. సిద్దవరం మండల కేంద్రం నుంచి మూలపల్లె మాచుపల్లె, టక్కోలు మీదుగా కడప నగరానికి వెళ్లే ఆర్అండ్‌బీ రహదారి పూర్వకాలం నుంచి ఉంది. మూలపల్లె గ్రామం సంబంధించి సర్వే నెంబర్ 99/4 ప్రకారం 1.24 ఎకరాల విస్తీర్ణం ఆర్ఎస్ఆర్ ప్రకారం చుక్కల భూమిగా ఉంది. సదరు సర్వే నెంబరు వారి విస్తీర్ణంలో ఆర్అండ్‌బీ రోడ్డు ఉండడంతో గతంలో పనిచేసిన ఏ తహసీల్దారు ఆర్అండ్‌బీ రోడ్డు ఉన్న సదరు భూమిని ఆన్‌లైన్ చేయలేదు. కానీ గతంలో పని చేసి బదిలీపై వెళ్లిన తహసీల్దారు వెబ్ ల్యాండ్ ప్రకారం సదరు సర్వే నెంబరు వారి విస్తీర్ణంను స్థానికేతరులకు ఆన్‌లైన్ చేయడం సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై ఆర్అండ్‌బీ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా మళ్లీ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుంఆ ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటే తప్ప భూ అక్రమాలు ఆగేటట్లు లేవని పలువురు బహిరంగంగానే పేర్కొంటున్నారు.

## ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో అష్టోత్తర పారాయణం

మైదుకూరు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



మైదుకూరు అమ్మవారిశాలలో మాఘమాసం సందర్భంగా లలితా సహస్రనామ అష్టోత్తర పారాయణము ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో జరిగినది. ఆర్యవైశ్య మహిళలు మాట్లాడుతూ మాఘమాసానికి ఎన్నో ప్రత్యేకతలున్నాయని ఈ మాసానికి పరిపోషకుడు మాధవుడని మాధవుడు అంటే లక్ష్మీదేవికి భర్త అని. అందుకే శ్రీమహాలక్ష్మి కూడా ఈ మాసాన్ని ఎంతగానో ఇష్టపడుతుందన్నారు. లక్ష్మీనారాయణులకు ప్రీతికరమైన మాసం కనుక శ్రీవైష్ణవులకు ఈ మాఘమాసం ఎంతో ప్రధానమైనదన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారామ శ్రీ శివ పార్వతుల కళ్యాణం

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త :



పట్టణంలోని పోరుమామిళ్ళ రోడ్ దిగువ బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ కాశీ విశ్వనాధ స్వామి, శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ కోదండరామ స్వామి, శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం అష్టమ వార్షిక మహోత్సవాలలో భాగంగా ఆదివారం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శాస్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి ప్రాత: కాల పూజ, ఆంజనేయ స్వామికి విశేష అభిషేకములు, అలంకరణతో పాటు ప్రత్యేక అర్చనలు, శాంతి హోమం, పూర్ణాహుతి క్యాక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం 10 గంటల నుండి ఏక కాలంలో శ్రీ సీతారామ శ్రీ శివ పార్వతుల కళ్యాణ మహో త్సవ కార యక్రమాన్ని శాస్రోక్తంగా అంగరంగ వైభవంగా ప్రత్యేక బ్యాండు మేళ తాళాల మధ్య నిర్వహించడం జరిగింది. స్వామివారి కళ్యాణ మహోత్సవంలో విశేష సంఖ్యలో భక్తాదులు పాల్గొని కళ్యాణోత్సవాన్ని తిలకించి తరించారు. అనంతరం వేద పండితులు, ఆలయ ట్రెజరర్ శ్రీ కనమర్ల సత్యనారాయణ శర్మ స్వామివారి కళ్యాణ విశిష్టతను భక్తాదులందరికీ విరివిరిగా తెలియజేశారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సాయంత్రం 6 గంటల నుండి పూలంగి సేవ, ఏకాంత సేవ కార్యక్రమాలను శ్రీ మారుతీ భజన మండలి, శ్రీ మారుతీ సేవా సమితి ట్రస్ట్ సెక్రటరి ఆవుల శ్రీనివాసరావు, ట్రెజరర్ బ్రహ్మశ్రీ కనుమళ్ళ సత్యనారాయణ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు సి.రమేష్ బాబు (చిట్టి స్వామి) ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో పట్టణ, పరిసర ప్రాంతాల నుండి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఆలయ ప్రదక్షణలు చేసుకొని స్వామివారికి కాయా కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కోరిన కోర్కెలు తీర్చే శ్రీ అభయాంజనేయ స్వామివారిని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుండే తరలివచ్చి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులకు కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్య క్రమంలో సహకార సంఘం బ్యాంక్ ఛైర్మెన్ నేలటూరు సుబ్బారెడ్డి, కాంట్రాక్టర్ రమేష్ రెడ్డి, శంకర్ రెడ్డితో పాటు పలువురు భక్తులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఇంటి నిర్మాణాలకు రూ.5లక్షలివ్వాలి : సిపిఐ

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



పేదల సొంతింటి కల నెర వేరు స్తున్నామని చెప్పి ప్రభుత్వం పేదలను ఇబ్బందు లకు గురి చేస్తుందని , సెంటు భూమిలో రూ,. 1.80లక్షలు అందించి ఇళ్ల నిర్మాణాలు చేసుకోవాలని చెప్ప టం దారుణమని సీపీఐ ఏరియా సహాయ కార్య దర్శి షరీఫ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారము మీనాపురం వద్ద నున్న జగనన్న కాలనీ సందర్శించి లబ్దిదారులను సమస్యలపై ఆరాతీసి లబ్దిదారుల పక్షాన సీపీఐ పోరుబాటకు సిద్ధమైందని వివరించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు చేసే లబ్దిదారులకు ప్రభుత్వం రూ. 5లక్షలు అందించాలని డిమాండ్ చేస్తూ రేపు కడప కలెక్టరు కార్యాలయం వద్ద జరుగబోవు ధర్నాను జయప్రదం చేయాలని పిలుపు ఇచ్చారు. నిరుపేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాం తాల్లో మూడు సెంట్లు చొప్పున స్థలం చొప్పున కేటాయించాలని తమ పార్టీ గతం నుంచి డిమాం డ్ చేస్తుందన్నారు. లబ్దిదారులకు బాసటగా, వారి సమస్యలపై పోరాటానికి సీపీఐ సిద్ధమైందని, ఫిబ్రవరి 6 సమస్యల పరిష్కారానికి బాధితులతో కలసి కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించన్నట్లు, ఆయన వెల్లడిం చారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు ఏసుఫ్, ప్రతాప్, సోమశేఖర్ రెడ్డి బాష, ప్రవీన్ పాల్గొన్నారు.

## నిష్పక్షపాతంగా విచారణ జరపాలి

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:



మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి కేసులో సీబీఐ నిష్పక్షపాతంగా జరపాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ అన్నారు. ఆదివారం కడప వైకాపా కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలో ఉన్నప్పుడే వివేకా హత్య జరిగిందని, అప్పుడు వారు ఎందుకు నిజా నిజాలను నిగ్గు తేల్చలేకపోయారని ప్రశ్నించారు. హత్యలో ప్రమేయమున్న దోషులు ఎవరో తేల్చాలని ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి కోరుకుంటు న్నారన్నారు. టీడీపీ నాయకులు బీటెక్ రవి, మాజీ మంత్రి ఆదినారా యణరెడ్డి లాంటి వారిపై లోతుగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సీబీఐకి బయపడినట్లుగా టీడీపీ నాయకులు మాట్లాడడం సరికాదన్నారు. ఒకరిపై నింద వేసే ముందు వారి కుటుంబ సభ్యులు ఎంత క్షోభ అనుభవిస్తారో ఆలోచించాలని హితవు పలికారు.

## అత్యాధునిక వైద్య సౌకర్యాలతో దంతవైద్యం

– డా ఎం.సరిత, ఎండీ అలివేణి

కడప వైద్య విభాగం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:



కడప నగర ప్రజలకు అత్యాధునిక సౌకర్యాలతో దంతవైద్య సేవలు అందిస్తామని సూర్య డెంటల్ కేర్ వైద్యులు డా ఎం.సరిత, డా.అలివేణి(ఎండీ)లు తెలిపారు. ఆదివారం స్థానిక పాలెంపాపయ్యవీధిలో డాక్టర్ సూర్య డెంటల్ కేర్ వైద్యశాలను మాజీ ఎండీ, వైఎస్ఆర్ మహిళా విభాగం అధ్యక్షులు పుట్టా రేణుక ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అత్యాధు నిక వసతులతో అత్యాధునిక పరికరాలతో డాక్టర్ సరిత, డా.అలివేనిలు కడప జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు సేవలు అందిస్తారని తెలిపారు.

## నాయకులను సన్మానించిన శివప్రసాద్ నాయుడు

రాయచోటి రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:



యువగళం పేరుతో నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన రాష్ట్ర పోలీసు కానిస్టేబుల్ ఫలితాలపై నారా లోకేష్‌ను కలవడానికి వెళ్తున్న నిరుద్యోగ జేఏసీ, ఐటీడీపీ, విద్యార్థి సంఘం నాయకులను రాయచోటిలో ఆదివారం భాను మరి రెసిడెన్సీ కార్యాలయంలో విద్యార్థి సమస్యలపై పోరాడుతున్న మీ పోరాటం భవిష్యత్తులో మరింత ఉధృతం చేయాలని వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో ఎండగడుతూ పోరాటాలు చేయాలని టీడీపీ బీసీ రాష్ట్ర సాధికారిక సమితి కన్వీనర్ శివప్రసాద్‌నాయుడు అన్నారు. అనంతరం నాయకులను శాలువా కప్పి ఘనంగ సత్కరించారు. కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ షేక్ సిద్దిక్, ఐటీడీపీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, తెలుగు యువత నాయకులు భాస్కర్ నాయక్, హరిబాబు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్య క్షులు పుల్లగూర రామాంజనేయులు, ఉపాధ్యక్షులు శబరీస్, ఎండపల్లి వెంకట రామిరెడ్డి, జయచంద్ర పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ వేడుకల్లో సుగవాసి ప్రసాద్‌బాబు

రాయచోటి రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:



రాయచోటి పట్టణం ప్రసాద్ హాలు దగ్గర ఆంజనేయ స్వామి దేవాలయం పక్కన డ్రైవర్ నాగేశ్వరరావు (చిన్న) నూతన గృహ ప్రవేశ వేడుకల్లో మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు రాయ చోటి తెదేపా నాయకులు సుగవాసి ప్రసాద్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కొప్పరపు ప్రతాప్, బడిశెట్టి రవి, అఫ్రోజ్, మన్నేరు రామాం జనేయులు పాల్గొన్నారు.

## సీహెచ్‌సీ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోండి

సిద్దవటం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

9 రకాల వ్యాధులకు 9 మంది అనుభవజ్ఞులైన స్పెషలిస్టు వైద్యులు కలిగిన సిద్దవటం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సీహెచ్‌సీ వైద్యశాల అభివృద్ధి కమిటీ మెంబర్ మల్లు వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాచుపల్లి గ్రామంలో మాట్లాడుతూ సిద్ద వటం ప్రభుత్వ సీహెచ్‌సీ సెంటర్‌లో వివిధ రకాల జబ్బులతో వైద్యం కోసం వచ్చే రోగులకు డాక్టర్ల సూచనల మేరకు వైద్యశాలలో అడ్మిట్ అయిన రోగులకు బుధవారం నుంచి భోజనం అందుబాటులోకి కూడా తెస్తున్నామన్నారు. సీహెచ్‌సీ వైద్య నూతన భవనం అందుబాటులోకి త్వరలో రానున్నదని రూ.6కోట్లతో 30 పడకల ఆసుపత్రిగా నిర్మితమవుతుందన్నారు. భోజన వసతిని సిద్దవటం మండలంలోని మూచుపల్లి గ్రామానికి చెందిన కృష్ణవేణమ్మ, కాంట్రాక్టు దక్కించుకున్నారని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యశాల అభివృద్ధి కమిటీ మెంబర్ మల్లు వెంకట సుబ్బారెడ్డి తెలిపారు.

## మహాశివరాత్రి సందర్భంగా ప్లాస్టిక్ నిషేదం

– కడప డీఎఫ్ఓ వెంకట సందీప్‌రెడ్డి

సిద్దవటం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:



మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిత్యపూజ కోనలో అన్నదాన కార్య క్రమాలకు ప్లాస్టిక్ ప్లేట్లు వాటర్ ప్యాకట్లు వంటి ప్లాస్టిక్ వస్తువులను నిషేధించాలని కడప డీఎఫ్ఓ వెంకట సందీప్‌రెడ్డి అటవీ అధికారులను ఆదేశించారు. లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్యపూజ స్వామి ఆలయాన్ని ఆది వారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ చైర్మన్ కొండారెడ్డి పూల మాల వేసి శాలువాతో సన్మానించారు. మహాశిరాత్రి సందర్భంగా లంకమల అభయారణ్యంలో అటవీ శాఖ చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. భక్తు లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అగ్ని ప్రమాదాల పట్ల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలు, కాలుష్యం గురించి తెలిపారు. ఎండోమెంట్ డిపార్ట్ మెంట్ కూడా అటవీ అధికారులకు సహకరించాలని కోరారు. కొండూరు బీటులోని కలివికోడి ఆవాస ప్రాంతమైన మచ్చాయకుంటను పరిశీలించారు. కార్యక్రమంలో సిద్దవటం రేంజర్ ప్రసాద్, డిప్యూటీ రేంజర్ ఓబులేసు, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## దాతల సహకారం ఎన్నటికీ మరువలేనిది

వేంపల్లె, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :



దాతల సహకారం ఎన్నటికీ మరువలేనిదని వేంపల్లె భవిత దివ్యాంగుల కేంద్రం ఐఈఆర్టీ యశోధ అన్నారు. ఆదివారం లింగాల మండలం వెలిదండ్ల మహాత్మాగాంధీ పాఠశాలకు సంఘమిత్ర అధ్యక్షుడు డాక్టర్ సిరాజుద్దీన్ రూ.10వేలు నగదును ఐఈఆర్టీ కోఆర్డినేటరు యశోద చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు.

## శిల్పారామంలో నృత్య ప్రదర్శనలు

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :



పులివెందుల శిల్పారామంలో ఆదివారం సాయంత్రం ఆటవిడుపు కార్య క్రమంలో భాగంగా నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఇవి చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఖాజీపేటకు చెందిన వరల్డ్ ఆఫ్ డ్యాన్స్ అకాడమీ చిన్నారులచే జానపద, వెస్ట్రన్ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఏ బిడ్డా.. ఇది నా అడ్డా.., రెడ్డీ ఇక్కడ సూడు, తదితర పాటలకు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టు కున్నాయి. కార్యక్రమంలో నృత్య శిక్షకుడు శివ, పరిపాలనాధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమం నేడే : కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి.ఫిబ్రవరి05 ప్రభాతవార్త

ప్రజల నుంచి పిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈ నెల 6న సోమవారం ఉదయం 10 గంటల నుంచి స్పందన అర్జీలు స్వీకరణ కార్యక్రమాన్ని రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆదవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబందిత గ్రామ, మండల, డివిజన్‌లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. ముఖ్యంగా మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే స్పందనకు రావాలని తెలిపారు.

## అత్యాధునిక వసతులతో వైద్యం



కడప వైద్య విభాగం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

కడప నగరంలో అత్యాధునిక వైద్య వసతులతో పేదలకు సరైన వైద్యం అందిస్తామని వినాయక కిడ్నీ సెంటర్‌ను డా.దినేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక డీసీసీ బ్యాంక్ ఎదురుగా శ్రీవినాయక కిడ్నీ సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వసతులతో కూడిన శ్రీవినాయక కిడ్నీ సెంటర్‌ను అందిస్తున్నదని తెలిపారు. మా హాస్పిటల్‌లో కిడ్నీలో రాళ్లు, కిడ్నీలో గడ్డలు మూత్ర సమస్యలు, మూత్రం మంటగా రావడం, మూత్రం ఆగిపోవడం, సెక్స్ సమస్యలు, పిల్లలు పుట్టకపోవడం, బీజం సమస్యలు, జర్మనీ పరికరాలతో కోత లేకుండా కుట్లు లేకుండా ఎండోస్కోపీ ఆపరేషన్లు చేస్తామన్నారు.డబ్బు ప్రామాణంకం కాకుండా పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సరైన వైద్య సదుపాయాలు కలవన్నారు. ఈ కార్యక్రమంలో నగరంలోని ప్రముఖ డాక్టర్లు, స్నేహితులు, మిత్రులు, బంధువులు పాల్గొన్నారు.

## 500 మందికి పైగా చిన్నారులకు స్వర్ణ బిందు ప్రాశన

చాపాడు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఆదిత్య ఆయుర్వేద గ్రామ్ ఆసుపత్రి యందు ఆదివారం గూడూరు కాంతమ్మ హెల్త్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ గూడూరు రవికుమార్ పర్యవేక్షణలో మైదుకూరు ఎమ్మెల్యే. ఎస్. రఘురామిరెడ్డి చేతుల మీదుగా స్వర్ణ బిందు ప్రాసన కార్య క్రమాన్ని ప్రారంభించారు. సుమారు 500 మందికి పైబడి చిన్నారులకు స్వర్ణ బిం దు ప్రాసన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వైద్యులు డాక్టర్ రవికుమార్ తెలిపారు. ఆయుర్వేదంతో తయారుచేసిన గుళికల ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెంచ డంతో పాటు, జ్ఞాపక శక్తిని పెంపొందించునని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు. టీ . లక్ష్మయ్య. మండల వైకాపా కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి. గూడూరు బాబ్జి. మాజీ విఆర్ఓ మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా పార్వేట ఉత్సవం

మైదుకూరు ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



మైదుకూరు మండల పరిధిలోని 16 గ్రామాలలో 16 రోజులపాటు శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీమాదవ రాయస్వామి పార్వేట ఉత్సవం ఘనంగా జరిగింది. అనంతరం ఆదివారం నంద్యాల రోడ్డులోని జిమ్మి చెట్టు వద్ద చక్రస్నానం చేయించి స్వామి వారిని కుదుట పరచడమైనదని ఆలయ చైర్మన్ భూమిరెడ్డి సుబ్బారాయుడు అన్నారు. కార్య క్రమంలో ఆలయ చైర్మన్ భూమిరెడ్డి సుబ్బారాయుడు, డైరెక్టర్ ఎలిశెట్టి ప్రసాద్, శీలం లాలయ్య, భూమిరెడ్డి వెంకట సుబ్బయ్య, సిద్దయ్య పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో ఆధ్వర్యంలో అన్నదానం

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



అమ్మ నాన్న మదర్ థెరిసా షబ్బీర్ వృద్ధాశ్రమం అధ్యక్షులు ఎర్రబల్లె హిదాయత్ ఆధ్వర్యంలో ప్రతి పౌర్ణమికి అన్న దానం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ వైస్ ఛైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగా ఆదివారం ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్న దానం మహా పుణ్యకార్యమని మానవతా హృదయంతో నిరుపేదలను ఆదుకునేందుకు మానవతావాదులు ముందుకు రావాలని ఆయన పిలుపు నిచ్చారు. అధ్య క్షులు హిదాయత్ మాట్లాడారు.

## శ్రీనంద్యాల ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:



శ్రీనంద్యాల ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట సి.కె.దిన్నె మండలం అప్పరాజుపల్లి గ్రామం లో ఆలయ ధర్మకర్త ముచ్చుమర్రి రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త రఘురామిరెడ్డి కుమారుడు యగ్నేశ్వర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, హరినాథ్‌రెడ్డి, రామిరెడ్డి, జయరామిరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ మా కుల దైవం అయిన నంద్యాల ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ఈనెల 3వ తేదీ నుంచి ప్రారంభించామని తెలిపారు. ఆదివారం ఉదయం నుంచి పూజా కార్యక్రమాలు, హోమాలు పూజలు నిర్వహించి ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభం శిఖరా, పోతురాజు ప్రతిష్ట, సింహ వాహన ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. అనంతరం వచ్చిన భక్తులకు తతీర్థ ప్రసాదాలతో పాటు, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఇంకెన్నాళ్లకు సీపీఎస్ రద్దు : ఏపీటీఎఫ్

కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలల్లో ఒకటైన సీపీఎస్ రద్దు నాలుగేళ్లు దగ్గర పడుతున్నా పరిష్కరించకపోవడం శోచ నీయమని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్య దర్శి సీవీ ప్రసాద్ పేర్కొన్నారు. పొరుగు రాష్ట్రాలన్నీ కూడా సీపీఎస్‌ను రద్దు చేసుకుంటూ పోతూ ఉంటే మన రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందని విమర్శించారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సీపీఎస్ రద్దుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జీపీఎస్ సీపీఎస్ విధానాలు ఉద్యోగుల బతుకులు మార్చలేవని తెలిపారు. ఎన్నో పోరాటాలతో సాధిం చుకున్న ఓపీఎస్ విధానం రద్దు చేయడం శోచనీయమన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్‌ను పరిష్కరించే దిశలో ముందుకు పోవాలని కోరారు. లేకపోతే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రకటించి బకాయిలన్నిటినీ ఏక కాలం లో కాకుండా విడతల వారీగా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా నాయకులు ఈశ్వరచంద్ర, ఉమాకాంత్, నాగిరెడ్డి పాల్గొన్నారు.

## ఉరుసు మహోత్సవం



కమలాపురం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

మండల పరిధిలోని తురకపల్లెలో వెలసిన హజరత్ సయ్యద్ మహ్మద్ షా వారి ఉరుసు మహోత్సవం వైభవంగా నిర్వహించారు. కమలాపురం, ప్రొద్దుటూరు ప్రాంతాలకు చెందిన స్వాముల పర్య వేక్షణలో గంధం తయారు చేసి వాటిని ప్రత్యేక బిందెలతో నింపి పూలమాల లతో అలంకరించి తలపై పెట్టుకొని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. దర్గా కమిటీ మరియు తురకపల్లె గ్రామస్థుల ఆధ్వర్యంలో ఉరుసు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామి వారి జెండాలతో పాటు గంధం ఊరేగింపు మేళ తాళాలతో, డప్పు వాయిద్యాల నడుమ బాణాసంచాలతో ఊరేగింపు దర్గా చేరుకున్న అనంతరం జెండా చెట్టు వద్ద జెండాను ప్రతిష్టించారు. స్వామి వారి మజార్లపై గంధం ఎక్కించి పూల చాదర్లు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఫాతెహా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## భూతగాదాపై దాయాదుల మధ్య ఘర్షణ

గాలివీడు.ఫిబ్రవరి05 ప్రభాతవార్త



భూతగాదాల్లో దాయాదుల దాడిలో నీలాంద్రరెడ్డి గాయపడినట్లు గాలివీడు పోలీస్‌లు తెలిపారు. ఎస్ఐ వెంకట శివ కుమార్ కథనం మేరకు అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం పందికుంట దేవరపల్లి గ్రామంలో ఆదివారం నీలానందరెడ్డి అనే వ్యక్తిపై భూ తగాదా పొలాలకు వెళ్లే దారి వివాదంలో దాయాదులు దాడి చేయడం వలన తలకు తీవ్ర రక్తస్రావం జరిగిందని, వెంటనే రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షలు చేసి మెరుగైన వైద్యం కోసం తిరుపతి రిమ్స్‌కు తరలించడం జరిగిందని తెలిపారు. సంఘటనా స్థలానికి పోలీస్‌లు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

వీరపునాయునిపల్లె, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :

వీరపునాయునిపల్లె మండలంలోని అనిమెల సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అచ్యుత్ అనే వ్యక్తి మృతి చెందారు. గ్రామ సమీపంలోని మలుపు వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో అచ్యుత్ మృతి చెందగా గంగన్న, మంజునాథ అనే వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని 108 వాహనం ద్వారా ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా మెరుగైన చికిత్స కోసం గంగన్న, మంజునాథలను ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజారమేష్ తెలిపారు.

## బిజెపి మండలస్థాయి సమావేశం

మైదుకూరు ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



మైదుకూరు అర్బన్ బీజేపీ మండల స్థాయి కార్యవర్గ సమావేశం ఆదివారం ఆ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు రామ కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్నాటి ఎల్లారెడ్డి, మైదుకూరు నియోజకవర్గం ఇంచార్జ్ మాచనూరు సుబ్బరాయుడు మరియు స్టేట్ కౌన్సిల్ మెంబర్ రాజ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ కార్యక్రమాలను గురించి సమీక్షించడమైనదని ఈనెల 26వ తేదీన మంకీ బాత్ కార్యక్రమాన్ని అన్ని పోలింగ్ బూత్ లెవెల్ స్థాయి లో జరగాలని నిర్ణహించారు. ఈనెల 11వ తేదీన సమర్పణ దివాస్ (దీన్ దియాల్ వర్ధంతి) పార్టీ కార్యాలయంలో జరపాలని నిర్ణయించడమైనదని అలాగే మండలంలోని వివిధ రకాల సమావేశాలపై చర్చించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించడం జరిగిందన్నారు.

## 38 మంది కంటి రోగులకు ఆపరేషన్లు

రాయచోటి రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:



రాయచోటి మండల పరిధిలోని చెన్న ముక్కపల్లె గ్రామంలో లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 38 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజక వర్గంతో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట, రైల్వేకోడూరు, పీలేరు, కలకడ, కలికిరి, యర్రావారిపాలెం, కె.వి.పల్లె, గుర్రంకొండ, పెద్దమండెం ప్రాంతాల నుంచి వచ్చిన 80 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన వైద్యులు అందు లో అర్హులైన 38 మంది కంటి రోగులకు ఆపరేషన్లు చేశారు. నెల రోజుల విరా మం అనంతరం నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి వచ్చిన గతంలో ఆపరేషన్ చేయించుకున్న 60 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, మందులు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి ఛైర్మన్ వై.వి. ఆర్.స్వరూప గుప్తా, ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ చెన్నూరు అన్వర్‌బాషా, లయన్స్ జిల్లా ఛైర్మన్ శివ రామిరెడ్డి, కంటి వైద్యులు సురేష్‌బాబు, భార్గవి, మహాలక్ష్మి, ఆప్తాలిక్ అసిస్టెంట్ రాజగోపాల్‌రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే గడపగడపకు మన ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లి శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం కొత్తపల్లి పంచాయతీ అమృత నగర్-3 లో సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుసుకొని వారి సమస్యలు తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఏ మేరకు లబ్ధి చేకూరుతున్నాయో లేదో అని అడిగి తెలుసుకున్నారు ప్రజలు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను అక్కడికక్కడే అధికారులతో చర్చించి త్వరితగజ్జిన పరిష్కారం చూడాలని ఆదేశాలు జారీ చేశారు గ్రామంలో మంచినీరు రోడ్లు మురుగునీటి కాలువలు పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు ఈ కార్య క్రమంలో ఆప్కాబ్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ రాజా రామ్ రెడ్డి ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్ 19వ వార్డు మెంబర్ నంది రెడ్డి తిరుపాలరెడ్డి 20వ వార్డు మెంబర్ ముద్దా అరుణకుమారి ఎంపీటీసీ సౌభాగ్యమ్మ వైసీపీ నాయకులు కొనిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి కొని రెడ్డి వాసు నారు బోయిన సుబ్బరాయుడు (సుబ్బారెడ్డి) వైసిపి నాయకులు బండారు సూర్యనారాయణ పంచాయతీ కార్యదర్శి గురు మోహన్ స్థానిక నాయకులు దాసు కిరణ్ ఓబులేసు మరియు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## చల్లా ఆధ్వర్యంలో ప్రతి పౌర్ణమికి అన్నదానం

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలో ఎనిమిది నెలలుగా ప్రతి పౌర్ణమి రోజున సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వ ర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు ఈ సందర్భంగా ఆదివారం స్థానిక టూ టౌన్ బైపాస్ సమీపంలో చిన్నమ్మ పెద్దమ్మ తల్లి దేవాలయం దగ్గర నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవారి భక్తులు పాదచారులు ప్రయాణికులు నిరాశయులు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తమ సంతృప్తిని వ్యక్తం చేశా రు అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని గత ఎనిమిది నెలలుగా ప్రతి పౌర్ణమి మరియు నెలకు నాలుగు సార్లు అన్నదానం నిర్వహిస్తున్నారని కార్యక్రమంలో బలపనూరు శ్రీనివాసులు మూరబోయిన శ్రీనివాసులు యాదవ్ నాగ ప్రసాద్ చింతల రాఘవేంద్ర యాదవ్ సీతంపల్లి రమణ మంగి శివప్రసాద్, నల్లం శంకర్ కొండూరు వెంకట సుబ్బయ్య గుడిసె హరీష్ ఉయ్యాల మధుసూదన్ రెడ్డి ఆరేటి పల్లె హేమంత్ ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## అల్లా దగ్గర జమ చేయడమే దానము (జకాత్) : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



ఇస్లాం మతానికి సంబంధించి న పవిత్ర ఖురాన్ గ్రంథంలో మహమ్మద్ ప్రవక్త చెప్పిన సూక్తులలోని జకాత్ (దానము ధర్మము) అంటే ఖర్చు చేయడం కాదని అల్లా దగ్గర జమ చేయడమే నని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక చౌ హుస్సేన్ వలి దర్గా పునర్నిర్మాణానికి ఆయన కోటి రూపాయలు విరాళం ప్రకటించి మొదట విడతగా 30 లక్షలు రెండవ విడతగా ఆదివారం 20లక్షలు అంజుమన్ అసలే ఇస్లాం కమిటీ పెద్దలకు అందించారు. ఈ సందర్భంగా ముందుగా దర్గాను సంద ర్శించి ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం ముస్లిం సమాజంను ఉద్దేశించి మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త సూక్తులను తెలు సు కున్న ఇస్లాం మతస్తులలో తమ జీవన గమనంలో ఆచరించక పోవడం బాధ కలిగిస్తుందన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డికి పీఠాధిపతి ఎంతో పవిత్రంగా భావించే వస్త్రాన్ని ఆయనకు అంకితం చేశారు. కార్యక్రమంలో మైనారిటీ కౌన్సిలర్లు ఇర్ఫాన్ భాష కమాల్‌భాష మైనార్టీ నాయకులు షేక్ నూరి పాలగిరి ఖాజా అంజుమన్ అహలే ఇస్లాం కమిటీ సభ్యులు ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రాభివృద్ధికి ఆరు సూత్రాలు

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రాభివృద్ధికి ఆరు సూత్రా లను అమలు చేస్తున్నట్లు ప్రొద్దు టూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం. రమేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరపున రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర విజయవంతం కావడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని అన్ని అంశాలను నెర వేర్చడంతో పాటు కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు, సిపిఎస్ రద్దు చేసి, ఓపిఎస్ అమలు చేస్తామని, రైతులకు 3లక్షల రుణమాఫీ, వ్యవసాయ రుణాలు, వంట గ్యాస్ 500 రూపాయలకే అందుబాటులోకి, నిరుపేదలకు నెలకు 6వేలు ఆర్థిక సహాయం అందిస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చినట్లు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేసే ఆరు సూత్రాలను ప్రజలలోకి తీసుకెళ్లి రానున్న సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## అంబేద్కర్‌ను అవమానించిన వారిపై ఫిర్యాదు చేస్తాం

**వీసీకే పార్టీ అధినేత పిటిఎం శివప్రసాద్**

మదనపల్లె, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



అంబేద్కర్ అవమానించన వారికి కాంగ్రెస్ మద్దతు ఇవ్వడంసిగ్గుచేటు అని దీనిపై కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీకి ఫిర్యాదు చేస్తామని వీసీకే పార్టీ అధినేత పిటిఎం శివప్రసాద్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్రలో రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ బొమ్మను నెత్తిన పెట్టుకొని కీర్తించడం జరిగిందన్నారు. మదనపల్లెకు చెందిన కొందరు కాంగ్రెస్ నాయకులు మాత్రం అధినేత ఆలోచనలకు భిన్నంగా వ్యవహరించడంపై ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. వీరు వెంటనే తమ వైఖరిని మార్చుకోవాలని తెలిపారు. పట్టణంలోని బైపాస్‌రోడ్డు చంద్రాకాలనీ ముందుబాగాన గత 25 ఏళ్ళ క్రితమే అంబేద్కర్ నగర్‌గా నామకరణం చేసి బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంబేద్కర్ పట్ల కులవివక్షత భావంతో వారి దానికి ఆ పేరును తొలగించి జహా చేనేత నగర్‌గా పేరుపెట్టి అంబేద్కర్‌ను అవమానించారన్నారు. భూకబ్జానెపంతోనే ఈ కార్యక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. అంబేద్కర్ బొమ్మను దిమ్మెను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## ధ్వజస్థంభ పటిష్టకు హాజరైన టిడిపి నాయకులు

మదనపల్లె, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



పట్టణ సమీపంలోని చిప్పిలి గ్రామంలో వెలసియున్న సత్యనారాయణస్వామి ఆలయంలో శనివారం జరిగిన ధ్వజస్థంభ ప్రతిష్టకు టిడిపి నియోజకవర్గ నాయకులు శ్రీరామనేని జయరామ్‌నాయుడు హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆయనతో పాటు నియోజకవర్గంలోని పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎన్‌ఎంఎంఎస్ పరీక్షలు

**1,144మందికి 1,119మంది హాజరు**

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



మదనపల్లెలో ఆదివారం నిర్వహించిన నేషనల్ మెయిన్స్ కంమెరిట్ స్కాలర్షిప్(ఎన్‌ఎంఎంఎస్) రాతపరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షలు రాశారు. పట్టణంలో ఏర్పాటు చేసిన ఐదు పరీక్షా కేంద్రాలు జడ్పిహైస్కూల్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, జీఆర్‌టి, హోప్, హోప్‌మున్సిపల్ పాఠశాలల్లో ప్రశాతంగాజరిగాయి. మొత్తం 1,144మంది హాజరు కావాల్సి ఉండగా 1,119మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 25మంది గైర్హాజరు అయ్యారు. పరీక్ష కేంద్రాలను డివైఈఓ క్రిష్ణప్ప, ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డిలు తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీజనార్ధనస్వామి రథోత్సవం

రామసముద్రం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



మండలం కేంద్రంలో వెలిసియున్న శ్రీ లక్ష్మి జనార్ధన స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేసి వేదపండితులచే వేద మంత్రోచ్చరణలతో హోమాలు శాంతిపూజలు నిర్వహించారు. మద్యాహ్నాం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మి జనార్ధనస్వామిని రథంపై పురవీధుల్లో ఊరేగించారు. ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ప్రత్యేక క్యూలైన్‌లను ఏర్పాటు చేశారు. మదనపల్లె,పుంగనూరు ప్రాంతాల నుంచే కాకుండా కర్నాటక రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి రథోత్సవంలో పాల్గొన్నారు.

## కోడిపందెగాళ్ళ స్థావరంపై దాడులు

రామసముద్రం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :

రామసముద్రం మండలం చెంబకూరు పంచాయతీలో నలుగురు కోడిపందెగాళ్ళు ఆడుతున్న స్థావరాలపై పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రెండు కోడిపుంజులు, వారి వద్దనుంచి రూ.2300లు స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సౌత్‌జోన్ త్రోబాల్‌కు విద్యార్థి ఎంపిక

రామసముద్రం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



రామసముద్రం మండలం నుంచి సౌత్‌జోన్ త్రోబాల్స్ క్రీడలు విజయవాడలో రెండు రోజులక్రితం జరిగాయి. ఈ క్రీడల్లో పురుషుల విభాగంలో గెలిచి ఈనెల 18, 19న జరిగే కేరళలోని సౌత్‌జోన్ త్రోబాల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుంచి బందిలి శివప్ప కుమారుడు బి.కిరణ్‌కుమార్ ఎంపికయ్యాడు.

## వేర్వేరు కారణాలతో నలుగురు ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :

వేర్వేరు కారణాలతో నలుగురు ఆత్మహత్యకు యత్నించి ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. పోలీసులకథనం మేరకు మదనపల్లె పట్టణంలోని వాల్మీకివీధికి చెందిన అదెప్ప అలియాస్ ఆదినారాయణ(65) అనారోగ్యాన్ని భరించలేక ఆదివారం ఉదయం పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉండగా కుటుంబసభ్యులు గమనించి మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఒకటవపట్టణ పోలీసులు కేసు విచారిస్తున్నారు. రూరల్ మండలం కోటవారిపల్లె పంచాయతీ పాకాలవారిపల్లెకు చెందిన గంగాధర్(32) కుటుంబ విషయమై భార్య అంభికతో గొడవపడి ఆదివారం ఇంట్లోనే పురుగుల మందు ఆత్మహత్యకు యత్నించాడు. జిల్లా ఆసుపత్రికి తరలించారు. రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. చీకలుబైలుకు చెందిన డిగ్రీ విద్యార్థి(18) ఇంటిలో ఏ పని చేయడం లేదని కుటుంబసభ్యులు మందలించడంతో శనివారం రాత్రి ఇంటిలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది.ఆమెను కుటుంబసభ్యులు జిల్లా ఆసుపత్రికి తరలించారు. రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రెడ్డి అనుబంధ మహోత్సవ వేడుకలు భారీగా తరలిన రెడ్డి జేపిసి నాయకులు

కలికిరి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :



తిరుపతిలో ఆదివారం జరిగిన రెడ్డి అనుబంధం మహోత్సవ వేడుకలకు కలికిరి నుండి రెడ్డిజేపిసి నాయకులు అధిక భారీ కాన్వాయ్‌తో నాయకులు బయలుదేరి వెళ్ళారు. ఆదివారం ఉదయమే రాష్ట్ర రెడ్డిజేపిసి కార్యవర్గసభ్యులు పులి సత్యనారాయణరెడ్డి ఆద్వర్యంలో కలికిరి మండలం రెడ్డిజేపిసి నాయకులు సభ్యులు అందరూ కలుసుకొని భారీ కాన్వాయ్‌తో కలికిరిలో వెలసిన శ్రీయల్లమ్మ అమ్మవారి గుడికి వెళ్ళి అక్కడ పూజలు నిర్వహించి అనంతరం భారీ కాన్వాయ్‌తో తిరుపతికి బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెడ్డి కార్యవర్గ సభ్యులు పులి సత్యనారాయణరెడ్డి మాట్లాడతూ రాష్ట్రంలో రెడ్డిజేపిసి సంఘం బలోపేతానికి సహకరించే అన్ని అనుబంధ సంస్థలతో కలుసుకొని వెలుతామని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో రెడ్డి జేపిసి నాయకులు సహదేవరెడ్డి, ప్రముఖ న్యాయవాది రామ్‌ప్రసాద్‌రెడ్డి, సభ్యులు ఆర్.భాస్కర్‌రెడ్డి, సలహదారులు వై.ఆదినారాయణరెడ్డి, కలికిరి మండల రెడ్డిజేపిసి ట్రెజరర్ శేషకుమార్‌రెడ్డి, వెంకటనారాయణరెడ్డి, క్రిష్టారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్యామ్‌కుమార్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో కిషోర్‌కుమార్‌రెడ్డి

కలికిరి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రలో ఆదివారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ చల్లా రామచంద్రారెడ్డిలు పాల్గొని యువనేత నారాలోకేష్ వెంట నడిచి యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. కిషోర్‌కుమార్‌రెడ్డి వెంట రాజంపేట జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు వాసునూరి చంద్రశేఖర్, కలికిరి మండలం టిడిపి మైనార్టీ నాయకులు మున్వర్ అలీ, టిడిపి సీనియర్ నాయకులు చిన్నరెడ్డయ్య పలువురు పాల్గొన్నారు.

## సినిమా థియోటర్ క్యాంటిన్ యజమానిపై దాడి

**ఒకరిపై కేసు నమోదు**

కలికిరి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఉన్న ప్రసాద్ సినిమా థియోటర్‌లో క్యాంటిన్ నిర్వహిస్తున్న యజమాని వేమారెడ్డిపై దాడి కేసులో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ మదుసూదనాచారి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. సినిమా థియోటర్‌లో క్యాంటిన్‌నిర్వహిస్తున్న వేమారెడ్డిపై కలికిరికి చెందిన మహమ్మద్‌షామీర్ ఇటీవల తినుబండారాలు విషయంలో షామీర్ మద్యం సేవించి దాడి చేయడం జరిగింది. దీంతో ఎస్ఐ లోకేష్‌రెడ్డి ఆదేశాల మేరకు బాధితుడు ఫిర్యాదుమేరకు మహమ్మద్‌షామీర్‌పై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ పేర్కొన్నారు.

## శ్రీరమాదేవి సమేత సత్యనారాయణస్వామి సామూహిక వ్రతం

పీలేరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్తః



స్థానిక సదుం మార్గంలోని శ్రీవీరాంజనేయస్వామి వారి దేవస్థానం నందు ఆదివారం మాఘపౌర్ణమిని పురస్కరించుకుని శ్రీరమాదేవి సమేత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముందుగా గణపతిపూజ, నవగ్రహపూజ, పంచపాలక, అష్టదిక్పాలక పూజలతో శ్రీరమాదేవి సమేత సత్యనారాయణస్వామి వారికి పంచామతాభిషేకం, అష్టోత్తరశతనామావళి పురాణోక్తంగా జరిగింది. తదుపరి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజుస్వామి, విద్యాఫణీంద్రశర్మ, కిరణ్‌కుమార్ శర్మ, విరూపాక్షం, లలితాంబ, విరూపాక్షం శ్రీనివాస శాస్త్రి, నాగభూషణం, గణేష్, శ్రీనివాసులు, స్వాతి, నాగసుధాకర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, శ్రీధర్ భక్తులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం ఢీ కొని ముగ్గురికి గాయాలు

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:


ద్విచక్రవాహనం ఢీ కొని ముగ్గురు గాయపడ్డారు. ఈ సంఘటన మదనపల్లె పట్టణంలో ఆదివారం జరిగింది. పోలీసుల కథనం మేరకు మదనపల్లె పట్టణంలోని గౌతమీనగర్‌కు చెందిన అక్రమ్(30), అతని భార్య హుస్సేన్‌బీ (26) కుమారుడు మహమ్మద్ సాహీర్(6) ద్విచక్రవాహనంలో పట్టణంలోని టిప్పు సుల్తాన్ మైదానం వద్ద బట్టల దుకాణంకు వచ్చి తిరిగి వెలుతుండగా సంఘం పంక్షన్‌హాలు సమీపంలో వేగంగా వచ్చిన ద్విచక్రవాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు గాయపడ్డారు. వీరిని స్థానికులు మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రెండవ పట్టణ పోలీసులు విచారిస్తున్నారు.

## పర్యాటకులను ఆకట్టుకుంటున్న 164ఏళ్ల నీలగిరి మహావృక్షం

**భారత ప్రభుత్వంచే మహావృక్ష పురస్కారం అందుకున్న వృక్షం**

**హార్సిలీహిల్స్‌లో సర్ హార్సిలీ నాటిన నీలగిరి మొక్క**

బి.కొత్తకోట, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:



ఆ మహావృక్షానికి 164 ఏళ్ళు .పర్యాటకులకు ఆ మహావృక్షం చూడాలంటే పర్యాటకులకు చాలా మక్కువ ఇంతే కాదండోయ్.ఆ మహావృక్షం బారతప్రభుత్వం చేత గుర్తించబడి ప్రశంసాపత్రం పాటు 25 వెల నగదు బహుమతిని అందుకొంది.ఈ మహావృక్షం ఎక్కడుందో తెలుసా !సముద్రమట్టానికి 4312 ఎత్తులో ఉన్న ప్రముఖపర్యాటకకేంద్రమైన అటవీశాఖ అతిధి గృహాల సముదాయంలో ఈ మహావృక్షం ఉంది.1859 అప్పటి కడప జిల్లా కలెక్టర్‌గా ఉన్న బ్రిటీష్ అధికారి సర్ హార్సిలీ ఈ కొండపైకి వచ్చి తన గుర్తుగా ఓ నీలిగిరి మొక్కను నాటాడు.అది చెట్టయి వృక్షం గా మారి మహావృక్షం గా ఎదిగింది.ఈ మహావృక్షానికి 164 ఏళ్ళ వయసు దీని మొదలు 4.7 మీటర్లు కు పైగా వెడల్పు,వృక్షం 42 మీటర్లు పొడవు పెరిగింది.హార్సిలీహిల్స్ కు వచ్చే ప్రతి పర్యాటకుడు ఈ నీలగిరి మహావృక్షాన్ని చూడకుండా వెళ్లడంటే అతిసేయోక్తి కాదు.ఈ మహావృక్షాన్ని 1995 లోనే గుర్తించిన బారతప్రభుత్వం 25 నగదు తో పాటు మహావృక్ష పురస్కారాన్ని అటవీ శాఖ అధికారులకు అందించింది.అప్పటి నుంచి ఈ మహావృక్షం పట్ల పర్యాటకులలో మరింత క్రేజీ పెరిగింది.నేటికి పర్యాటకులకు కనువిందు చేస్తోంది ఈనీలగిరి మహావృక్షం.

## రెడ్డి అనుబంధ మహోత్సవాలకు భారీ వాహన ర్యాలీ

పీలేరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్తః

తిరుపతిలో రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న మహోత్సవానికి కలికిరి, పీలేరు, వాల్మీకిపురం, కలకడ, గుర్రంకొండ నియోజకవర్గ పరిధిలోని రెడ్డి అనుబంధ సంఘాలతో పాటు అనేక మంది ప్రముఖులు కూడా తిరుపతికి బయలుదేరడం హర్షించదగ్గ విషయమని రెడ్డి సంఘం అద్యక్షులు ధరనిహోటల్ యజమాని పులి సత్యనారాయణరెడ్డి , ప్రముఖ న్యాయవాధి రాంప్రసాద్‌రెడ్డి కాంట్రాక్టర్ శేషకుమార్‌రెడ్డి లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం తిరుపతి తూకివాకం గ్రామం ఆర్వీఆర్ కన్వెన్షన్ హాలు నందులో భక్త మల్లారెడ్డి గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెడ్డి అనుబంధ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో రెడ్లు హాజరైయ్యారు. పై కార్యక్రమం భక్త మల్లారెడ్డి గ్లోబల్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సుమతిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. పై కార్య క్రమం నిర్వహణలో కలికిరి ధరణిహోటల్ యజమాని పులి సత్యనారాయణరెడ్డి ప్రముఖ పోషించారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కలికిరి ఆడపడుచు సుమతిరెడ్డి ఆడ పులి అని కొనియాడారు. అన్ని కులాలకు సంఘాలకు ఉన్నాయి కానీ రెడ్డి కులానికి సంఘాలు లేవని అన్నారు. రెడ్డి అనుబంధ కుల సంఘాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఎం తైనా ఉందన్నారు. ఇతర కులాలను గౌరవిద్దాం, రెడ్డిగా గర్వపడదాం అని అన్నా రు. అంతకుముందు రెడ్డి అనుబంధ మహోత్సవ వేడుకలకు రెడ్డి జేఏసీ సభ్యు లు కలికిరి నుంచి భారీ వాహన ర్యాలీ నిర్వహించి బయలుదేరారు. ధరణి హో టల్ నుంచి భారీ వాహన ర్యాలీ గా బయలుదేరి ఎల్లమ్మ గుడి వద్దకు చేరుకుని ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గుడి ముందే రెడ్డి జేఏసీ జెండాలను ప్రదర్శించారు. బాణా సంచా పేల్చి, పిల్లన గ్రోవి వాయిద్యాల తో రెడ్డి జేఏసీ జిందాబాద్ నినాదాలతో తిరుపతికి బయలుదేరారు. వారిలో రెడ్డి జేఏసీ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు అధ్యక్షులు పులి సత్యనారాయణరెడ్డి, గౌరవాధ్యక్షులు వై.ఆదినారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు ఎన్.రాంప్రసాద్‌రెడ్డి, కార్యదర్శి రెడ్డివారి భాస్కర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ మధుసూదన్‌రెడ్డి, కోశాధికా రి ఆర్వీశేషకుమార్‌రెడ్డి, సలహాదారు సహదేవరెడ్డి, సభ్యులు కలకడ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రలో రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు

మదనపల్లె, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చిత్తూరుజిల్లాలో చేపడుతున్న యువగళం పాదయాత్రలో మదనపల్లెకు చెందిన తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు పాల్గొన్నారు. పాదయాత్ర తొలిరోజు నుంచి ఆయన లోకేష్ వెంట నడుస్తూ సంఘీభావం తెలుపుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రతో తెలుగుదేశం పార్టీ యువతలో ఉత్తేశం నెలకొంటోందన్నారు. వచ్చే వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రిగా మళ్లీ నారా చంద్రబాబునాయుడును ఎన్నుకొంటేనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ఆయనతో పాటు నియోజకవర్గంలోని పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కడుపునొప్పి తాళలేక యువతి ఆత్మహత్య

పీలేరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్తః



కడుపునొప్పి తాళలేక యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని రేగళ్లు బోయపల్లెలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై నరసింహుడు కథనం మేరకు వివరాలు బోయపల్లెకు చెందిన మనెమ్మ కుమార్తె శిరీషా(21)గత రెండు రోజులుగా కడుపునొప్పి తాళలేక ఇంటిలో ఫ్యానుకు ఉరివేసుకుని ఇంటిలోనే ఆత్మహత్య చేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు పిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మూడు రోజులు మంచినీటి సరఫరాకు అంతరాయం

**– మున్సిపల్ కమీషనర్ కృష్ణారెడ్డి**

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త :



బ్రహ్మసాగర్ నుండి బద్వేలుకు వచ్చే మంచినీటి పైప్‌లైన్ డ్యామేజ్ కావడంతో మూడు రోజుల పాటు బద్వేలు మున్సిపాలిటీలో మంచినీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని, కావున పుర ప్రజలందరూ మూడు రోజుల పాటు నీటిని పొదుపుగా వాడుకుంటూ సహకరించాలని మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రహ్మసాగర్ నుండి బద్వేలుకు వచ్చే మంచినీటి పైప్‌లైన్ తుమ్మలపల్లె వద్ద పూర్తిగా డ్యామేట్ కావడం జరిగిందని, మరమ్మత్తు పనులు వేగవంతంగా చేపట్టడం జరుగుతుందన్నారు. కావున మూడు రోజుల పాటు నీటిని పొదుపుగా వాడుకుంటూ సహకరించాలన్నారు. మరమ్మత్తుల అనంతరం అన్ని వార్డులలో మంచినీటి సరఫరా యధావిధిగా జరుగుతుందని వారు తెలిపారు.

## ఘనంగా శ్రీవిజయదుర్గాదేవి బ్రహ్మోత్సవాలు

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

ఈనెల 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు శ్రీశ్రీశ్రీ విజయ దుర్గాదేవి 21వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆదివారం దుర్గాదేవి అమ్మవారికి హోమాలు విశేషంగా నిర్వహించి భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. అమ్మవారిని దర్శించుకొని భక్తులు తరించారు. తీర్థప్రసాదాలు స్వీకరించి తన్మయత్వంలో తేలిపోయారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

## చికెన్ కొనలేం..తినలేం-కొండెక్కిన చికన్ ధరలు

మదనపల్లె, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :



చికన్ ధరలు ఆకాశానంటుతున్నాయి. సామాన్యులకు చికన్ అందుబాటులో లేకుండా పోతోంది. కొనలేం తినలేమంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బాయిలర్ చికన్ కిలో రూ.200లు ధర ఉండగా, నాటుకోడి చికన్ రూ.380లు ధర పలుకుతోంది. సాధారణంగా వేసవిలో చికన్ ధరలు తగ్గుముకం పడుతాయి. అలాంటిది ధరలు ఒక్కసారిగా పెరగడంతో సామాన్యులకు చికన్ బంగారులా ఉంటొంది. చికన్‌లో కూడా నాలుగు రకాల మాంసం ఉండడంతో చికన్ సెంటర్లలో వివిధ రకాల ధరల పట్టికను ఏర్పాటు చేశారు. స్కిన్‌లెస్ చికన్, బాయిలర్, బోన్‌లెస్, గిరిరాజా లాంటి చికన్‌లు ఉన్నాయి. వీటితో పాటు నాటుకోడి చికన్ కూడా డిమాండ్ ఉండడంతో ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. కోళ్ళు ఉత్పత్తి తక్కువుగా ఉండడం వల్లే ధరలు పెరిగాయంటూ వ్యాపారులు చెబుతున్నారు. వేసవిలో కోళ్ళ పరిశ్రమలో ఎండల తాకిడికి కోళ్ళు తూకం తగ్గడం, ఉత్పత్తి ఘననీయంగా పడిపోవడం వల్లే ధరలు ఆకాశానంటుతున్నాయి. సాదారణంగా మాంసాహారాలు చికెన్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తారు. ఇక పొట్టేళ్ళు, మేకపోతుల మాంసం కూడా అధిక ధరలకే విక్రయిస్తున్నారు. కిలో మాంసం రూ.700నుంచి 750ల వరకు విక్రయిస్తున్నారు. ఆదివారం రోజు మాంసం క్రయవిక్రయాలు పట్టణాల్లో జోరుగా జరుగుతాయి. ధరల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలంటూ పలువురు కోరుతున్నారు.

## డీఏ అరియర్స్‌ను వెంటనే చెల్లించాలి

వేంపల్లె, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోవడం దారుణం అని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం వేంపల్లెలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న పీఎఫ్, ఏపీజీఎల్ఐ మొత్తాలను ప్రభుత్వం తమ అవసరాల కోసం వాడుకుని రెండేళ్లు గడుస్తున్నా నేటికీ విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన విమర్శించారు. జీతాలను ఉద్దేశ్యపూర్వకంగానే ఆలస్యం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని, అందువల్లనే జీతాల చెల్లింపు ఆలస్యం అవుతోందని ప్రకటించుకోవడం తగదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుందని ముఖ్యమంత్రే అనేక సందర్భాల్లో ప్రకటించారని, మరి జీతాల చెల్లింపులో జాప్యం ఎందుకు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు సీపీఎస్ రద్దు చేస్తామని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని, డీఏలు ఎప్పటికప్పుడు చెల్లిస్తామని హామీఇచ్చి మాట తప్పారన్నారు. నూతన జాతీయ విద్యావిధానాన్ని అమలు చేసే పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించకపోతే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాధవ విజయ్‌కుమార్, పాలెం మహేష్‌బాబు, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు జి.వెంకట సుబ్బయ్య, చెన్నయ్య పాల్గొన్నారు.

## కన్నుల పండుగలా శ్రీవారి రథోత్సవం

పులివెందుల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :



పులివెందులలో వెలసిన శ్రీపద్మావతి సమేత కల్యాణ వేంకటరమణస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు కన్నుల పండుగలా సాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం శ్రీవారి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. పులివెందుల పురవీధుల గుండా రథోత్సవం సాగింది. స్వామి రాక సందర్భంగా స్థానికులు కల్లాపి చల్లి ముగ్గులు వేసి స్వాగతం పలికారు. గోవిందా.. గోవిందా.. నామస్మరణతో పురవీధులు పులకించిపోయాయి. మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్లు కోడిరమణ, పార్నపల్లె కిషోర్, లక్ష్మిభార్గవి, కోఆప్షన్ సభ్యుడు చంద్రమౌళి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు రాజేష్‌నాయుడు, ఆలయ కమిటి సభ్యులు మిట్టా కరుణాకర్, తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితులచే ఆశీర్వచనాలు అందుకున్నారు. ఎటువంటి ఇబ్బందులు లెత్తకుండా పోలీసు సిబ్బంది, ఆలయ కమిటి సభ్యులు అత్యంత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.

## శిల్పారామంలో అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శన

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:



శిల్పారామంలో చిన్నారుల నృత్య ప్రదర్శన వీక్షకులను అలరించాయి. పద్మాకర్ ఆధ్వర్యంలో ఆదివారం కడప శిల్పారామంలోని సాంస్కృతిక కళావేదికపైన చిన్నారులు నృత్య ప్రదర్శన చేశారు. పల్సర్ బైకు, నిమ్మ నిమ్మ పాటలకు చిన్నారుల డ్యాన్స్‌లు ఆకట్టుకున్నాయి. శిల్పారామం పరిపాలనాధికారి పి.శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కళాకారులకు శిల్పారామం చక్కటి వేదికని తెలిపారు.

## జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్

కడప క్రైం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:

హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. హెల్మెట్, సీటు బెల్టు ధరించడం వల్ల విలువైన ప్రాణాలను సురక్షితంగా ఉంచుకోవచ్చన్నారు. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టామని ఎస్పీ తెలిపారు. ఆదివారం పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌పై పత్రికా ప్రకటన విడుదల చేశారు. గ్రామాల సందర్శన సమయంలో నిర్వహించే గ్రామ సభల్లో ఫ్యాక్షన్, మట్కా, సైబర్ నేరాలు తదితర అంశాలతో పాటు రోడ్డు భద్రతపై ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో పక్కాగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కార్లు, జీపులు నడిపే వారు సీటు బెల్టు తప్పని సరిగా ధరించాలని తెలిపారు. వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఓవర్ లోడింగ్‌తో వెళ్లే ఆటోలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. రోడ్డు భద్రతపై స్టిక్కర్లు, పోస్టర్లు ముద్రించి పట్టణాలతో పాటు గ్రామాల్లో అతికిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను, ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదం జరగకుండా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ పరిధిలో రహదారి భద్రతా వారోత్సవాల నేపథ్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ తమ వంతు సామాజిక బాధ్యతగా భావించి కృషి చేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపిన వారిపై మొత్తం కేసులు 232 నమోదు చేశారు. ఇందులో ప్రధానంగా హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన చోదకులపై 206 కేసులు, సీటు బెల్టు ధరించకుండా వెళ్తున్న కార్లు, జీపులు, ఇతర వాహనాల చోదకులు 26 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ అన్బురాజన్ తెలిపారు.

## కోడిపందెం, పేకాటరాయుళ్లు అరెస్టు

కలకడ,ఫిబ్రవరి 5 ప్రభాతవార్తః



మండలంలోని వినుకొండపాలెం గ్రామ పంచాయతీ రంగప్పగారిపల్లె గ్రామం దగ్గర రైతు పొలంలో కోడిపందెం, పేకాట ఆడుతున్నారన్న రహస్యసమాచారం మేరకు ఎస్సై తిప్పేస్వామి తమ సిబ్బందితో అక్కడికి వెళ్లి రైడ్ చేయగా 8 మంది పేకాటరాయుళ్లు పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి రూ.7470 నగదు, రెండు కోడిపుంజులు స్వాధీనం చేసుకుని 8 మందిపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై తిప్పేస్వామి తెలిపారు. ఈదాడిలో సిబ ంది రమేష్‌బాబు, శ్రీనివాసలు, యోగేష్, రాజేంద్ర, తాతయ్య, ప్రతాప్లఉ పాల్గొన్నారు.

## అత్యాధునిక పద్ధతిలో శ్రీకర హాస్పిటల్ ప్రారంభం

కడప, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:



కడప నగరంలో అత్యాధునిక వైద్య వసతులతో శ్రీకర హాస్పిటల్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం ఎస్ బి అంజద్‌భాషా, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డిలు అన్నారు. ఈ మేరకు స్థానిక నారాజు పేటలోని ఉమెన్స్ కాలేజీ ఎదురుగా శ్రీకర హాస్పిటల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సాధారణ చిన్న హాస్పిటల్ తో ప్రారంభమైన శ్రీకర్ హాస్పిటల్ నేడు అన్ని వసలతోకూడిన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌గా ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్పొరేట్ హాస్పటల్లకు ఏమాత్రం తీసుకొని విధంగా అన్ని రకాల వైద్య సదుపాయాలతో హాస్పిటల్లో స్థాపించిన డాక్టర్ రామానుజుల రెడ్డి ని అభినందించారు. డబ్బులే ప్రామాణికంగా కాకుండా పేద ప్రజల ఆరోగ్యాన్నివారి స్థితిగతులు దృష్టిలో ఉంచుకొని వారికి సరైన వైద్య సదుపాయాలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఎస్పీ శివారెడ్డి, డాక్టర్లు రాఘవేంద్ర, దీప్తి ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :



పులివెందుల పట్టణంలో వెలసిన శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం అత్యంత ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ రాజేష్‌శర్మ ధ్వజారోహణ చేసి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. అంతకుముందు ఆలయ చైర్మన్ సుధీకర్‌రెడ్డి, ఈవో వెంకటరమణ, అంకాలమ్మ దేవస్థాన ఛైర్మన్ నాగేంద్రప్రసాద్, ఏపీ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి అల్లం రంగనాయకులు, ఉపాధ్యాయ సంఘం నేత వెంకటనాథరెడ్డి, అంగడి నాగేంద్ర, దేవస్థాన కార్యవర్గ సభ్యులు మాధవాచారి, రాజశేఖర్, రామిరెడ్డి, మల్లికార్జున, తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పూలంగళ్ల కూడలి వద్ద స్వామివారికి పగలు సూర్యప్రభ, రాత్రి చంద్రప్రభ అలంకారంలో గ్రామోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో శాశ్వత ఉభయదారులు మేడం దినేష్, నరసింహులు, భక్తులు పాల్గొన్నారు.

## నిలకడగా మినుము ధరలు

దువ్వూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:



రైతులు సాగు చేసిన మినుము పంట ఉత్పత్తులు చివరి దశకు చేరడంతో మినుము ధర నిలకడగా ఉంది. వంద కేజీల బస్తా ధర డిసెంబరు నెల చివరిలో రూ.7వేలు వ్యాపారులు కొనుగోలు చేయగా జనవరి అదే వంద కేజీల బస్తాను రూ.6400 కొనుగోలు చేశారు. ప్రస్తుతం గత వారం రోజులుగా మళ్లీ మినుముల ధరలు రూ.7వేలకు చేరాయి. పంట చివరి దశలో ఉన్న సమయంలో ధర రావడంతో కొద్ది మంది రైతులకు మాత్రమే ఉపయోగకరంగా ఉంది. రూ.6400 ధర ఉన్న సమయంలో ఎక్కువ మంది రైతులు తమ పంటను విక్రయించుకున్నారు. రైతుల వద్ద మినుములు ఉన్న సమయంలో ధర తగ్గించడం, రైతుల వద్ద లేని సమయంలో ధర పెంచడం వ్యాపారులకు అలవాటుగా మారింది. రైతుల వద్ద ఉన్న సరుకు అంతా వారి వద్దకు చేరగానే మినుముల ధరలు పెరగడంతో రైతులు ఆశ్చర్యానికి లోనయ్యారు. ప్రభుత్వం మినుము క్వింటా ధర రూ.6750 నిర్ణయించింది. ఆ ధర కంటే ఎక్కువగా ఉండడంతో ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిన పరిస్థితి కూడా లేదు. ఏది ఏమైనా ఈ ఏడాది మినుము పంట దిగుబడి ఆశాజనకంగా ఉండి ధర కూడా గిట్టుబాటు లభించడంతో రైతులకు కొద్దిగా ఊరట కలిగిందని చెప్పవచ్చు.

## గోమాత సేవ.. గోవిందుని సేవ


వేంపల్లె, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :



గోమాతను సేవిస్తే గోవిందుడిని సేవించినంత పుణ్యం దక్కుతుందని ఏఎసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. ఆదివారం వీరపునాయునిపల్లె మండలం సంగాలపల్లె సమీపంలోని శివక్రిష్ణ గోసంరక్షణశాలలో మాఘ పౌర్ణమి పూజా మహోత్సవ కార్యక్రమంలో తులసిరెడ్డి పాల్గొన్నారు. ఆవు పాలు, పాల ఉత్పత్తులు చాలా శ్రేష్టమైనవని తెలిపారు. పలు రోగాలకు ఇవి దివ్యఔషధంగా పనిచేస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో గోశాల వ్యవస్థాపకుడు రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాశినాయన ఆశయ సాధనకు కృషి చేయాలి

బద్వేలు, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త :



ఆధ్యాత్మిక గురువు కాశినాయన రెడ్డి ఆశించిన ఆశయ సాధనకు ప్రతి ఒక్క భక్తుడు కృషి చేయాలని కాశిరెడ్డి ప్రియ శిష్యుడు, జ్యోతి క్షేత్ర అభివృద్ధి కమిటీ సభ్యుడు కొండా నరసింహా రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మహా కవయిత్రి మొల్ల సాహితీ పీఠం కార్యాలయంలో కాశినాయన రెడ్డి ఫోటోలు ఉన్న క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశినాయన జ్ఞాపకార్థం గత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడప జిల్లాలోని నరసాపురం కేంద్రంగా కాశినాయన మండలాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏడవ జ్యోతి క్షేత్రంగా విరాజిల్లుతున్న కాశినాయన రెడ్డి ఆరాధన ఉత్సవాలను భక్తులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్ డా॥ గానుగపెంట హనుమంత రావు, విశ్రాంత అధ్యాపకులు శేషారెడ్డి, కర్లపూడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గోవులను పూజించండి..గోమాత తల్లి వంటిది

– గోశాలను ప్రారంభించిన రూపానందరెడ్డి సతీమణి

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:



సమాజంలో గోవులను పూజించి ఆదరించాలని ముక్కా రూపానందరెడ్డి ఫౌండేసన్ అధ్యక్షుడు ముక్కా రూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మమ్మ అన్నారు. ఆదివారం ఎల్లాయపల్లె పంచాయతీలో ఉన్న ముక్కా రూపానందరెడ్డి ఉద్యానవనంలో గోశాల ప్రారంభించారు. అనంతరం ఆమె ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గోమాత తల్లి వంటిదని తల్లి రూపంలో బిడ్డకు పాలు ఇవ్వడం ఎంతో ప్రేమగా తన బిడ్డలకు మనుషుల కంటే ఎక్కువ ప్రేమ చూపి ప్రేమను పంచడంలో గోమాత అరుదైన జంతువు అని ఆమె అన్నారు. గోవు చెడు వాయువును ఆస్వాదించి ఆక్సిజన్‌ను విడుదల చేసే జంతువుల్లో ఎంతో గొప్పదైన జంతువు అని వివరించారు. కావునా ప్రతి ఒక్కరూ గోవులను పూజించి ఆదరించాలన్నారు. దాదాపు వంద అడుగుల పొడవు 50 అడుగులు వెడల్పుతో గోశాలను ఏర్పాటు చేసి అందులో 40కి పైగా గోవులను పెంచి పోసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గోవులకు ఆరోగ్యకరంగా ఉండేందుకు గోశాలలో 50 ఫ్యాన్లు, అరుదైన సౌకర్యాలు కల్పించామన్నారు. తిరుమలకు వెళ్లే భక్తులకు ముక్కావారిపల్లె వద్ద అభయాంజనేయ స్వామి విగ్రహం ఆవరణలో విశ్రాంతి భవనాలు ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు విశ్వనాథ్‌రెడ్డి, బత్తెన వేణుగోపాల్‌రెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, సుగుణాల రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

## గోల్డ్‌మెడల్ సాధించిన గౌతమ్ విద్యార్థులు

గాలివీడు.ఫిబ్రవరి05 ప్రభాతవార్త



మహారాష్ట్ర రాష్ట్రం షిర్డిలో జరిగిన జంప్ రోఫ్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో ముగ్గురు గౌతమ్ విద్యార్థులు బంగారు పథకాలు సాధించినట్లు పాఠశాల యాజమాన్యం షింటో ఇమ్మాన్యుయేల్, సైజుథామస్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజులుగా జరిగిన జాతీయ స్థాయి క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన రెడ్డివినోద్, నందకిషోర్, వాసు నాయక్‌లు బంగారు పథకాలు సాధించగా తేజ, హనీస్ లు తృతియ స్థానంలో నిలిచారన్నారు. వీరిలో వాసు నాయక్ అమెరికాలో జరగబోవు అంతర్జాతీయ క్రీడలలో పాల్గొననున్నట్లు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు హరిక్రిష్ణ, ఎంపికైన విద్యార్థులు యాజమాన్యం అభినందించారు. ఇంతటి ఘనవిజయం సాధించి తల్లిదండ్రులు, పాఠశాల పేరును జాతీయ స్థాయిలో వినిపించిన విద్యార్థులు క్రీడా ప్రతిభ పాఠవాలు అద్వితీయమని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

## క్రైస్తవులు ఐకమత్యంతో ప్రార్థనలను నిర్వహించాలి

ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని 175 ఏళ్ల చరిత్రలో ఉన్న ఎస్ఎఎల్‌సి చర్చినందు కొన్ని సంవత్సరాలుగా గ్రూపులుగా 2 ప్రార్థనలు నిర్వహించడం మంచిది కాదని, ఒకే ప్రార్థనతో దేవాలయంలో ప్రార్థనలు చేయడం మంచి విషయమని ఆయన అన్నారు. గ్రూపులుగా క్రైస్తవ దేవాలయంలో ప్రార్థనలు నిర్వవిహించడం మంచి పద్ధతి కాదని అయితే ఇరువర్గాలు ఐకమత్యంతో ఒకే ప్రార్థన కావాలని తనను కోరడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. ముఖ్యంగా రైల్వేకోడూరు పట్టణంలో లూథరన్ చర్చి నందు ఒకే ప్రార్థన నిర్వహించడం, అందరూ ఐకమత్యంతో ప్రార్థన అంగీకరించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. ఏళ్లతరబడి రెండు ప్రార్థనలు నిర్వహించడం భక్తులు ఒప్పుకోవడం లేదని, వర్గ వైశమ్యాలను పక్కనబెట్టి ఏకతాటిపై ఒకే చర్చిని నిర్వహించడం సంతోషదాయకమని, అవాంతరాలు ఎన్ని ఉన్నా తమకు తామే అభయం ఉంటామని ఆయన క్రైస్తవ సోదరులకు హామీని ఇచ్చారు. రైల్వేకోడూరు చరిత్రలో ప్రధాన రహదారి పక్కనే ఉన్న లూథరన్ చర్చిలో ఒకే ప్రార్థనలు నిర్వహించడం అత్యంత సంతోషకరమైన విషయమన్నారు. అనంతరం రైల్వేకోడూరు లూథరన్ చర్చికి చెందిన ఫాస్టర్ ప్రభాకర్, ఛైర్మన్ కన్నా, సెక్రటరి విజయ్‌కుమార్‌లు భక్తులకు ప్రేమ విందును ఏర్పాటు చేసి ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులును ఆలయ కమిటి సభ్యులు భాను, తిప్పన సాల్మన్, భాస్కర్, వేడుక రాజరత్నం తదితరులు భారీ కేక్‌ను కట్ చేసి ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులును ఘనంగా గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో వైసిపికి చెందిన కిషోర్‌రెడ్డి, సుధాకర్‌రాజు, రమేష్, సర్పంచ్‌లు హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, మార్కెట్‌కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, విపిఆర్ కండ్రిక సొసైటి ఛైర్మన్ సుదర్శన్‌రాజు, బిసి విజిలెన్స్ అండ్ మానటరింగ్ సభ్యులు బత్తల సుబ్రమణ్యం, వైసిపి యువజన నాయకుడు వేడుక సంతోష్, అంబులెన్స్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకొన్న మేడా విజయశేఖర్‌రెడ్డి

నందలూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



నందలూరు మండలంలోని నాగిరెడ్డిపల్లె రజక కాలనికి చెందిన కోమిని కుంట హాసిని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని కొద్ది రోజుల క్రితం అస్వస్థతకు గురై కడప జగధీష్ న్యూరోకేర్‌లో వైద్యం చేయించుకొని రెండు రోజుల కిందట ఇంటికి వచ్చిన విషయాన్ని తెలుసుకొని రాజంపేట యువ నాయకుడు మేడా విజయశేఖర్‌రెడ్డి వారి ఇంటికి వెళ్లి ఆ విద్యార్థినిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకుని తక్షణ సహాయం కింద 10 వేల రూపాయలను అందజేశారు. ఏదైనా వైద్యం కోసం తనవంతు సహాయం అందజేస్తానని ఆ కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ధనుంజయ్యనాయుడు, జుల్ఫికర్, డేవిడ్, మస్తానయ్య, స్థానిక రజక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గడప గడపకు మన ప్రభుత్వం

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం గాడెల గ్రామంలో సోమవారం వైసీపీ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎండీవో విజయారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొరముట్ల, ఎంపీపీ చీర్ల నాగమ్మ, ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ వైసీపీ నాయకులు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారార మార్గాలు చూపుతాయన్నారు.

# విశ్వసాయి ర్యాంకర్లకు ప్రతిభా పురస్కారాలు

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త :

విశ్వసాయి వంటి కళాశాలను ఎంచుకొని అందులో విద్యాభ్యాసం పూర్తి చేశారు కాబట్టే నేడు ఐఐటి మరియు ఎస్ఐటి వంటి ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలల్లో మరియు అత్యుత్తమ మెడికల్ కళాశాలల్లో ప్రవేశాలు సాధించి తల్లిదండ్రులు గర్వపడేలా నిలిచారని ప్రాంతీయ పర్యవేక్షక అధికారి టి.వరప్రసాద్ తెలిపారు. విశ్వసాయి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆదివారం నెల్లూరులోని కస్తూర్బా కళాక్షేత్రం నందు జరిగిన ప్రతిభా పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ కర్తవ్యాన్ని ఎప్పుడూ మరిచిపోవద్దని, మొక్కలాంటి మీరు గురువులు, తల్లిదండ్రులు చెప్పే మార్గదర్శకాలు పాటిస్తే పెద్ద వృక్షంగా ఎదుగుతారని, ఎంతో మంది ఆ వృక్షం నీడలో సేద తీరుతారని అంటూ ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలన్నారు. ఎంత కష్టపడినా ఒక్కోసారి ఫలితం దక్కదని, అంత మాత్రాన కృంగిపోకుండా మరో సారి ప్రయత్నించి ఫలితం సాధించాలని, విలువలు, వ్యక్తిత్వం ఎంతో ముఖ్యం అని, అవి పాటించి ఎంతో ఉన్నతంగా ఎదగాలని ఉదాహరణతో వివరిస్తూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుతెచ్చుకొని గురువులను గౌరవిస్తూ వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకుంటూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని గత 10 సంవత్సరాలుగా ఐక్యంగా ముందుకు సాగుతూ విద్యారంగంలో ఎన్నో విజయాలు సాధిస్తున్న విశ్వసాయి విద్యాసంస్థల డైరెక్టర్లే మీకు స్ఫూర్తిదాయకం అన్నారు. అనంతరం మరో ముఖ్య అతిధులుగా విచ్చేసిన జిల్లా వృత్తి విద్యా శాఖాధికారి కె.మధుబాబు మాట్లాడుతూ చదువు, క్రీడలతో పాటు వృత్తి విద్యా కోర్సులలోను ప్రావీణ్యం సంపాదించాలని, నేటి సాంకేతికతను అందిపుచ్చుకొని అన్ని రంగాలలో ముందుండేలా విద్యార్థి చదువు కొనసాగిస్తే నేటి పోటీ ప్రపంచంలో గొప్పగా రాణించవచ్చున్నారు. అనంతరం విశిష్ట అతిధిగా విచ్చేసిన డా॥ వివేకానందరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు, గురువులు ఏమి చెప్పినా అదంతా మన భవిష్యత్తు కొరకే అని నమ్మాలన్నారు. గురువులు నాకు ఇచ్చిన ప్రోత్సాహం, నా కుటుంబ సభ్యులు చూపిన శ్రద్ధ నేడు నన్ను ఉన్నత స్థాయిలో చేర్చాయన్నారు. కష్టంగా కాదు, ఇష్టంగా చదవాలని, విద్యార్థి దశలో ఎదురయ్యే చిన్న సమస్యలను దాటుకుంటూ మన లక్ష్యాన్ని చేరుకోవాలంటూ ముందు మనలో మార్పు రావాలని, నేను ఇది సాధిస్తానని నిన్ను నువ్వు నమ్మగలిగితే నది అవతలి దరికి సులభంగా చేరుకోవచ్చని విద్యార్థులకు సోదాహరణంగా వివరించారు. తల్లిని మొదటి గురువుగా భావించాలని, విద్యా బోధన చేసే గురువు ఒక శిల్పి అని, సగటు విద్యార్థినైన నేను ఒక మంచి డాక్టరుగా ఎదిగానంటే అది గురువుల ప్రోత్సాహమే అంటూ ఎంచుకున్న ఏ రంగమైనా ఉన్నతంగా రాణించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలియజేశారు. కళాశాల వైస్ ఛైర్మెన్ జి.కృష్ణమోహన్ లు మాట్లాడుతూ విశ్వసాయి కళాశాలలో చదివే ప్రతి విద్యార్థి ఒక్క చదువులోనే కాదు, కాంపిటేటివ్ క్రీడా మరియు సాంకేతిక రంగాలలో ఎప్పుడూ ముందుంటారంటూ ఒక్క చదువు మాత్రమే వ్యక్తిని తీర్చిదిద్దదని, వినయం కూడా ఎంతో ముఖ్యం అని, ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే నైజం అందరిలో ఉండాలని తమ వద్ద శిష్యరికం చేసిన డా॥ వివేకానంద రెడ్డి నేడు ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్‌గా రాణించడం సంతోషంగా ఉందన్నారు. కళాశాల ఛైర్మెన్ ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థి లోకం తల్లిదండ్రుల నమ్మకం వల్లనే విశ్వసాయి బలం పెరుగుతుందని, చదువు అనేది చేతిలో ఉంటే ఎన్ని విజయాలైనా సొంతం చేసుకోవచ్చని, అయితే ఏకాగ్రత, పునఃశ్చరణ విద్యార్థుల ఎదుగుదలకు ముఖ్యం అని, అంత కంటే సమయపాలన ఇంకా ముఖ్యం అని, అది లేకపోతే చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని, కాబట్టి సమయపాలన పాటిస్తూ చిన్న పొరపాట్లను సవరించుకుంటూ ముందుకు సాగాలన్నారు. అలాగే మంచి ర్యాంకులు పొంది ప్రముఖ ప్రొఫెసర్ కళాశాలలో ప్రవేశాలు పొందిన మెడికల్, ఇంజనీరింగ్ విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఛైర్ పర్సన్ ఎస్.రుక్మిణి, ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు

నందలూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



నందలూరు మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతిలో ఉన్న శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం నందు మాఘమాసం పౌర్ణమి సందర్భంగా ఆలయ శాశ్వత ఉభయదారులు, నూతన ఉభయదారులతో సత్యనారాయణస్వామి వ్రతం ఏర్పాటు చేసినట్లు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు యంబలూరి నరసింహస్వామి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వై.నరసింహారావు, చలపాటి నరసింహారావు, మాకం వెంకటకుమార్, సెక్రటరి సురేంద్ర, సహాయ కార్యదర్శి మంచిగంటి నారాయణ, కార్యవర్గ సభ్యులు, మహిళామండలి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జైమాత... గోమాత

రాజంపేటలో గోసంరక్షణకు నడుం బిగించిన సంరక్షణ సమితి

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త





హిందువులు అతి పవిత్రంగా భావించే గోమాతలు ఎక్కడపడితే అక్కడ కన్ను మూస్తున్నాయి. మరికొన్నిచోట్ల నడిరోడ్డులో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వ్యధను అనుభవిస్తున్నాయి. కళ్లెదుటే విలవిలలాడుతున్నాయి. వీటన్నింటికి కారణం యజమానులు వాటి సంరక్షణను పట్టించుకోకపోవడం, పశుగ్రాసం లేకపోవడం. వీధుల్లో దొరికే ప్లాస్టిక్ వ్యర్థాలను తిని గోవులు నరకయాతన అనుభవిస్తున్నాయి. అందుకే రాజంపేటలో యువకులు గోమాతల వ్యధలు చూసి చలించారు. ఎక్కడ గోవులకు సమస్య తలెత్తినా క్షణాల్లో అక్కడికి చేరుతున్నారు. వాటిని సంరక్షించేందుకు చేయి చేయి కలుపుతున్నారు. ఒకవేళ మరణిస్తే హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు చేస్తున్నారు. అంతేకాదు ఇక గోమాతలు పశుగ్రాసం లేక ప్లాస్టిక్ వ్యర్థాలు తినకుండా నడుం భిగించారు. గోరసంరక్షణ సమితి ఏర్పాటు అయ్యింది. తలా ఒక చేయి వేశారు. నిధులు పోగు చేశారు. దాతలను అభ్యర్థిస్తున్నారు. పశుగ్రాసం ఎక్కడ దొరికినా వెంటనే గోవులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో రోడ్లపై పశుగ్రాసాన్ని ఏర్పాటు చేస్తున్నారు. నీటి తొట్టెలను ఆదివారం 13 ఏర్పాటు చేశారు. పట్టణంలోని పలు ప్రాంతాలకు ఈ నీటితొట్టెలను తరలించారు. అంతేగాకుండా మైకులతో ప్రచారం చేస్తున్నారు. ఆవులను సంరక్షించాలని కోరుతున్నారు. లేకపోతే గోశాలకు తరలిస్తామని మైకులతో ప్రచారం చేస్తున్నారు. అందుకే జైమాత... గోమాత అంటూ నినాదాలు చేస్తూ ప్రచారాన్ని హోరెత్తించారు. ఇకనుంచి రాజంపేటలో గోవుల వ్యధలు కనిపించకూడదన్నదే తమ లక్ష్యం అంటున్నారు. యజమానులు గోవులను కాపాడాలని అభ్యర్థిస్తున్నారు. ఏది ఏమైనా మూగ జీవుల ప్రాణాల కోసం చేయి చేయి కలిపిన యువతకు జై కొట్టాల్సిందే. నూతన గోసంరక్షణ సేవాసమితి సభ్యులు వద్దిబోయని శ్రీధర్, శానిటరి ఇన్‌స్పెక్టర్ శంకర్, దొంకా సూరి, రవిచంద్రప్రసాద్, మలిశెట్టి సుబ్బనరసింహులు, వరదయ్యగారిపల్లె గోశాల అధినేత నరసారెడ్డి, ఆకూరు రాజా, బాలాజి, పీరూ, చంద్రమౌళి తదితరులే కాకుండా మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది కూడా గోవుల సంరక్షణ పట్ల చొరవ చూపడం సంతోషకరమైన విషయం. దాతలు సహకరిస్తే గోవుల సంరక్షణను ఉద్యమంలా చేపడుతామంటున్నారు.

## టిడిపి కార్యకర్తలను అన్ని విధాలా ఆదుకుంటా

–రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి

రామాపురం.ఫిబ్రవరి05 ప్రభాతవార్త



రాచపల్లి పంచాయతీ నాయుని వారి పల్లిలో ఇటవల టీడీపి కార్యకర్త మల్లి కార్జున నాయుడుపై వైసిపి కార్యకర్తలు దాడి చేసి తీవ్రంగా గాయపడి కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న అతన్ని ఆదివారం రాయచోటి నియోజకవర్గం టిడి పి ఇన్‌చార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. బాధితుడు త్వరగా కోలుకునే విధంగా మెరుగైన వైద్యం అందించాలని రిమ్స్ సూపరిండెంట్‌తో మాట్లాడారు. అండగా ఉంటామని బాధితునికి అన్నివిధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మదన్ మోహన్, గంగిరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి,రవీంద్రనాధ్‌రెడ్డి,ఖాసీంపీరా, పాల్గొన్నారు.

## మక్కేషా వల్లీ దర్గాలో అన్నదానం

దువ్వూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:



దువ్వూరు సమీపంలో పాత దువ్వూరులో వెలసిన శ్రీ హజరత్ సయ్యద్ మక్కేషా వల్లీ దర్గాలో ఆదివారం పౌర్ణమి సందర్భంగా దువ్వూరుకు చెందిన వెంకటరమణయ్య నాయుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అక్కడ ఉన్న భక్తాదులకు రమణయ్య నాయుడు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి దర్గాలో ప్రార్థనలు చేశారు. వెంకట సుబ్బయ్య, కోనిరెడ్డి, హరికృష్ణ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ

పీలేరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:




వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు లయన్ వర్రా గురివిరెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఏపీ మాస్టర్స్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్ పోటీల్లో పీలేరు క్రీడాకారులు ప్రతిభ చూపారు. చిత్తూరు ఉమ్మడి జిల్లా తరఫున పీలేరుకు చెందిన కె. రఫీ చిత్తూరుకు చెందిన వేణుగోపాల్ జోడి మెన్స్ డబుల్స్ విభాగంలో విశేష ప్రతిభ చూపారు. ఈ పోటీల్లో రన్నర్సుగా నిలిచి బహుమతులు పొందినట్లు వారు తెలిపారు. టోర్నమెంటు నిరా్వహకులు సింగం భాస్కర్‌రెడ్డి, గురవారెడ్డి, జిలానీ చేతులు మీదుగా మెమొంటోలో ప్రశంసాపత్రాలు పొందారు.

# ఉమ్మడి జిల్లాలో తొలి గంగజాతరకు సిటిఎం ముస్తాబు

రేపటి నుంచి జాతర ప్రారంభం : 9నుండి 13వరకు పెద్దఎత్తున ఎద్దుల పరష

మదనపల్లె, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే తొలిసారిగా పడమటి ప్రాంతంలోని చిన్నతిప్ప సముద్రం(సిటిఎం)లోని శ్రీ నలవీర గంగాభవాని జాతర ఈనెల 7 నుండి ప్రారంభం కానుంది. సిటిఎం నలవీరగంగాభవాని జాతర తరువాతే జిల్లాలోని ప్రసిద్ధి చెందిన ప్రముఖ ప్రాంతాల్లో జరుపుకునే గంగజాతరలు ప్రారంభం అవుతాయి. ఈనెల 7న మంగళవారం రాత్రి తిరుణాల, 8న పగలు తిరుణల జరుగుతుంది. 9నుండి 13వ తేది వరకు గొప్ప ఎద్దుల పరుష జాతర సందర్భంగా నిర్వహించనున్నారు. ఈ జాతరను సిటిఎం, కొత్తవారిపల్లె, పోతబోలు పంచాయితీలతో పాటు కురబలకోట మండలంలోని మట్లివారిపల్లె పంచాయితీ వాసులు ఈ జాతరను ప్రతిఏటా ఘనంగా జరుపుకొంటారు. జాతర జరిగే గ్రామాల్లో ఇండ్లకు సున్నాలు, రంగులు వేస్తున్నారు. జాతర ముగిసిన వెంటనే పెద్దఎత్తున ఎద్దులపరుష జరగనుంది. ఈ పరుషలోనే రైతులు కాడెద్దులను కొనుగోలు, అమ్మకాలు చేయనున్నారు.

**జాతర వివరాలు :**

సిటిఎం నల్లవీరగంగాభవాని జాతరకు గొప్ప చరిత్ర ఉంది. ప్రతి ఏటా మాఘమాసంలోని పౌర్ణమి తరువాత ఈ జాతరను సిటిఎం పరిసర ప్రాంతాల ప్రజలు ఘనంగా జరుపుకొంటారు. ఈ జాతరను విజయవంతం చేసేందుకు సర్పంచ్‌లు ఆనంద పార్థసారధి, బండపల్లె ఈశ్వరమ్మ, బోర్‌వెల్ మహేష్, ఆలయ పూజారి రమేష్‌తో సమావేశమై వైభవంగా జాతరను నిర్వహించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చేపట్టేందుకు చర్యలు తీసుకొంటున్నారు. జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేలా గ్రామంలో చాటింపు వేశారు. బయట ప్రాంతాల్లోని బంధువులు, స్నేహితులు, రాజకీయ నాయకులను జాతరకు ఆహ్వానించారు. జాతరలో ప్రత్యేక ఆకర్షణగా చాందీని బండ్లు దర్శనమివ్వనున్నాయి. గతంలో ఉన్న ఆలయంను తొలగించి కొత్తగా ఆలయాన్ని నిర్మించారు. ఈ కొత్త ఆలయంలోనే ఈ ఏటా జాతర నిర్వహించనున్నారు.

**ఈ జాతర తరువాతనే జిల్లాలో :**



సిటిఎంలోని నలవీర గంగాభవాని జాతర ముగిసిన తరువాతే జిల్లాలో అనేక ప్రాంతాల్లో జాతర జరగడం జరుగుతుంది. ముఖ్యంగా కలిచెర్ల, ముదివేడు, కలికిరి, కోసువారిపల్లె, పుంగనూరు, కనమలో గంగమ్మ, లాభాలగంగమ్మ, పలమనేరు, చిత్తూరు, తిరుపతి, కుప్పం జాతరలు జరుగుతాయి. వేసవి కాలంలో జరిగే ఈ గంగజాతరల ప్రారంభం సిటిఎం జాతరతో ఆరంభం కావడం గర్వించదగ్గ విషయంగా స్థానికులు బావిస్తారు. జాతర సందర్భంగా నలవీర గంగాభవాని ఆలయంను విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. ఈ జాతర ఒక సిటిఎంలోనే కాకుండా చుట్టుపక్కల ఉన్న 18 గ్రామాల్లో ఈ జాతరను ఘనంగా జరుపుకొంటారు. ప్రతి గ్రామం నుండి చాందీని బండ్లు సిటిఎంకు తీసుకొచ్చి ఊరేగింపు చేస్తారు. రాత్రి తిరుణాల, పగలు తిరుణాలకు వేలాది మంది భక్తులు హాజరవుతారు. ముఖ్యంగా సిటిఎం, మిట్టపల్లె, కాశీరావుపేట, పూలోలపల్లి, కొత్తవారిపల్లె గ్రామాల్లో ఈ పండుగను వైభవంగా జరుపుకొంటారు. బయట ప్రాంతాల్లో స్థిరపడిన ప్రతి ఒక్కరూ ఈ జాతరకు హాజరవుతారు. గ్రామాల్లో పండగ సందడి జోరుగా ఉంటుంది. ప్రతి ఇంటి యజమాని జంతు బలి చేసి పదిమందికి వివిధ రకాల వంటలతో వండిపెట్టడం జరుగుతుంది. తొలి జాతర కావడంతో జిల్లాలోనే చెప్పుకునే విధంగా స్థానికులు జరుపుకొంటారు. భారీ ఎత్తున భక్తులు హాజరు కావడంతో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు. జాతర కళ గ్రామాల్లో స్పష్టంగా కనుపడుతోంది.